

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 8, మే 2026 | 16 పేజీలు




కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్ష్యంగా జరిగిన దాడి జిల్లాలో పెను సంచలనం సృష్టించింది. గురువారం కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామాలు జిల్లాలో లా అండ్ ఆర్డర్ వైఫల్యాన్ని ఎండగడుతున్నాయనే ఆరోపణలు లేకపోలేదు..







# రణరంగం



- బిజెపి నాయకుల దౌర్జన్యం...
- దేశం కోసం... ధర్మం కోసమా..?
- గొడవల్లో ఆ నేతలే ముందు..!
- పెరుగుతున్న దాడుల సంస్కృతి
- ఎమ్మెల్యేకే రక్షణ లేదు...
- శాంతి భద్రతలు ఎక్కడ...?
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

2లో

వరుస ఘటనలతో రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా పేరు మారు మోగుతుంది. జిల్లా కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహిం చిన అనంతరం బండి సంజయ్ ముఖ్య అనుచరుడి నేతృత్వంలో బిజెపి కార్పొరే టర్లు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తో పాటు కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది...

## ఇంటి పర్మిషన్‌కు లంచం..

### ఏసీబీకి చిక్కిన కార్యదర్శి





2లో

ఒదెల,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిం చారు. ఇంటి నిర్మాణ అనుమతి కోసం గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తూ రూ.20 వేలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి ఇందులో రూ.15 వేల నగదు, మరో రూ.5 వేలును ఫోన్‌పే ద్వారా తీసుకున్నట్లు ఫిర్యాదు అందడంతో కరీంనగర్ ఏసీబీ  అధికారులు పంచాయతీ కార్యదర్శి రామినేని కుమార స్వామిని అదుపులోకి తీసుకున్నారు.




## జగిత్యాలలో రూ.662 కోట్ల ధాన్యం

# గల్లంతు గుట్టు రట్టు..!

సీఎంఆర్ పేరుతో మిల్లర్ల భారీ దందా బయటపడింది..!

పౌర సరఫరాల శాఖ నిర్లక్ష్యం.. కోట్ల నష్టం ఎవరి బాధ్యత..?

ప్రభుత్వ బియ్యం మార్కెట్లోకి.. మిల్లర్ల మాయాజాలం..!

ఆర్‌టీఐ షాక్: మూడేళ్లలో వందల కోట్ల బకాయిలు..!

చర్యలు ఎక్కడ..? అధికారుల మౌనం వెనుక ఏముంది..?

2లో

మెట్‌పల్లి డివిజన్ ప్రభాతవార్త: రైతన్న చెమటోడ్చి పండించిన ధాన్యం.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో గాలిలో కలిసిపోయిందా? జగిత్యాల జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవహారం భారీ స్కాండల్‌గా మారుతోంది. మూడేళ్ల వ్యవధిలో రూ.662.74 కోట్ల విలువైన బియ్యం ప్రభుత్వానికి చేరకపోవడం సంచలనానికి దారితీసింది.

# రణరంగం



## బిజెపి నాయకుల దౌర్జన్యం...
## దేశం కోసం...ధర్మం కోసమా..?
## గొడవల్లో ఆ నేతలే ముందు..!
## పెరుగుతున్న దాడుల సంస్కృతి
## ఎమ్మెల్యేకే రక్షణ లేదు...
## శాంతి భద్రతలు ఎక్కడ...?
## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్ష్యంగా జరిగిన దాడి జిల్లాలో పెను సంచలనం సృష్టించింది.గురువారం కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామాలు జిల్లాలో లా అండ్ ఆర్డర్ వైఫల్యాన్ని ఎండగడుతున్నాయనే ఆరోపణలు లేకపోలేదు.. వరుస ఘటనలతో రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా పేరు మారుమోగుతుంది... జిల్లా కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించిన అనంతరం బండి సంజయ్ ముఖ్య అనుచరుడి నేతృత్వంలో బిజెపి కార్పొరేటర్లు,నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది...

### కుట్ర వెనక ఎవరు...?

ఈ దాడి క్షణిక ఆవేశంలో జరిగిందా... లేక ముందే ప్రణాళిక ప్రకారం అమలు చేశారా.. అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న చర్చల ప్రకారం, కొందరు బిజెపి నేతలు, వారి ముఖ్య అనుచరులు గత కొద్ది రోజులుగా తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. దాడి జరిగిన సమయంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు వారివెంట తీసుకువచ్చిన కర్రలు, ఇనుపరాడ్లు, రాళ్ల వంటి అంశాలు చూస్తే ఇది ముందస్తు ప్రణాళికతో జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఓ కీలక బీజేపీ నాయకుడికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న వ్యక్తి ఈ ఘటన వెనుక కీలక పాత్ర పోషించాడనే చర్చ కొనసాగుతుంది.ప్రజాస్వామ్య పద్ధతుల్లో విమర్శలకు,ప్రతి విమర్శలు సర్వసాధారణం..కానీ మారణాయుధాలతో దాడులకు దిగడం ప్రజల్లో భయాందోళనలు పెంచుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన బిజెపి నాయకులు,కార్యకర్తలను అడ్డుకోవడంతో పెద్ద ఎత్తున తోపులాట చోటు చేసుకుంది.పోలీసులు పరిస్థితిని అందుపులోకి తీసుకువచ్చారు..

### నిఘా వైఫల్యమా...?

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి జరిగే అవకాశం ఉందని ఇంటలిజెన్స్ వర్గాలు ముందే సమాచారం ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది... సమాచారం ఉన్నప్పటికీ పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సున్నితమైన ప్రాంతాల్లో బందోబస్తు పెంచాల్సిన సమయంలో నిర్లక్ష్యం ప్రదర్శించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల రాబరీ ఘటనలో కూడా నిందితుల కదలికలపై ముందస్తు సమాచారం సేకరించడంలో పోలీసులు విఫలమయ్యారనే ఆరోపణలు లేకపోలేదు. నగరంలో నిఘా వ్యవస్థ బలహీనపడిందా..అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి...

### కార్పొరేషన్ ఘటన మరువక ముందే...?

ఇటీవలే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో చోటుచేసుకున్న ఘటన ఇప్పుడు మరోసారి చర్చకు వస్తోంది. మాజీ కార్పొరేటర్, ఓ బీజేపీ ముఖ్య కార్యకర్త అధికారుల సమక్షంలోనే వీరంగం సృష్టించడం పెద్ద దుమారం రేపింది. ఉద్యోగులను బెదిరించడంతోపాటు అవమానించే పద్ధతిలో వ్యవహరించడం విమర్శలకు దారి తీసింది.. రాజకీయ శక్తి పేరుతో దౌర్జన్యాలకు పాల్పడే ధోరణి క్రమంగా పెరుగుతోందని ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని చెప్పుకోవచ్చు..

### గొడవల్లో వాళ్ళే ముందు...?

రాజకీయ వర్గాల్లో మరో చర్చ కూడా జోరందుకుంది. కొందరు బిజెపి నాయకుల రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ప్రత్యర్థి పార్టీలపై వ్యక్తిగత దూషణలు కార్యకర్తలను హింసాత్మక దారిలో నడిపిస్తున్నాయన్న ఆరోపణ లు వినిపిస్తున్నాయి. మాటలతో గెలవలేక దాడులతో భయపెట్టాలని చూస్తున్నారనీ బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. ప్రజాస్వామ్యంలో కార్యాలయాలపై దాడులు జరగడం ప్రమాదకర పరిణామమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

### పెరుగుతున్న దాడుల సంస్కృతి:

గత కొంతకాలంగా కరీంనగర్‌లో రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. చిన్న చిన్న విభేదాలకే దాడులు, బెదిరింపులు, గుంపులుగా వెళ్లి ఆందోళనలు చేయడం తరచూ కనిపిస్తోంది.సోషల్ మీడియా పోస్టుల నుంచి మొదలై ఇప్పుడు నేరుగా కార్యాలయాలపై దాడుల వరకు పరిస్థితి చేరిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల నగరంలో చోటుచేసుకున్న రాబరీ ఘటన కూడా ప్రజల్లో భయాందోళనలు పెంచింది. నగర నడిబొడ్డున జరిగిన దోపిడీ ఘటన తర్వాత భద్రతా వ్యవస్థలపై ప్రశ్నలు తలెత్తాయి. నేరాలు పెరుగుతున్నా, ముందస్తు నిఘా వ్యవస్థ మాత్రం విఫలమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ...

దాడి అనంతరం కౌశిక్ రెడ్డి మరోసారి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,బిజెపి నాయకులపై, పోలీస్ యంత్రాంగంపై తీవ్ర విమర్శలు చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయన్నారు. ఒక బాధ్యతాయుతమైన ఎమ్మెల్యేపై, అది కూడా ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలోనే దాడి జరుగుతుందంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు..పోలీస్ శాఖ వైఫల్యం వల్లే నేడు గూండాయిజం రాజ్యమేలుతోందనీ ఆరోపించారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందనడానికి నిదర్శనం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తోపాటు తన కారుపై జరిగిన దాడే నిదర్శనం అన్నారు..బిజెపి నాయకుల దాడి హేయమైన చర్య అని తెలిపారు..పోలీస్ శాఖ వైఫల్యంతోనే రాబరీ,దాడులు జరుగుతున్నాయనీ ఆరోపించారు...ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం ఏమిటని ప్రశ్నించారు..ఎమ్మెల్యేకి రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు...తనమీదకి దాడికి వచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

### బండి సంజయ్ నేతృత్వంలో దాడులు:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో జిల్లాలో దాడుల సంస్కృతికి తెరిలేపారని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు ఆరోపించారు..బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో ఎప్పుడు ఇటువంటి దాడులు చేయలేదని పేర్కొన్నారు..ఈ దాడులను ఖండిస్తున్నామన్నారు. రాజకీయాల్లో విమర్శలు,ప్రతి విమర్శలు ఉండడం సహజమే కానీ ఈ దాడుల సంస్కృతి ఏంటని ప్రశ్నించారు...కేటీఆర్ పై కెసిఆర్ కి పుట్టావా అని చేసిన వ్యాఖ్యలు బిజెపి నాయకులకు వినబడడం లేదా అని ప్రశ్నించారు..ఏ హిందుత్వం చెప్పింది..ఏ గ్రంధాల్లో ఉంది.. ఇలా దాడులు చేయమని అని ఆగ్రహం వ్యక్తం చేశారు..బండి సంజయ్ ఈ ఘటనకు సంబంధించి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు..

### దాడులు చేయమని ఎక్కడ ఉంది:

ఏ గ్రంథంలో రాసింది ఇలా దాడులు చేయాలని,ప్రజలకు బండి సంజయ్ తెలపాలని టిఆర్ఎస్ నాయకురాలు పావని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులపై ఇలా దాడులు చేయమని బండి సంజయ్ ప్రోత్సహించడం బాధాకరమన్నారు. బిజెపి నాయకుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే, ఇక సామాన్య ప్రజలకు ఎక్కడ రక్షణ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు..దేశం కోసం ధర్మం కోసం అంటే దాడులు చేయడమేనా అని ప్రశ్నించారు. ఒకప్పుడు వేరే రాష్ట్రాల్లో దాడుల సంస్కృతి ఉండేది కానీ బండి సంజయ్ పుణ్యమా అని కరీంనగర్ జిల్లాలోకి కూడా ఆ సంస్కృతి వచ్చిందన్నారు.ఇప్పటికైనా ఇటువంటి సంస్కృతికి తెరదించాలన్నారు..దాడిపై స్పందిస్తూ మీడియాలో మాట్లాడినందుకు,తన ఇంటిపై బిజెపి నాయకులు దాడికి యత్నించారని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

### కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో:

పోలీస్ కమిషనర్,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు హెచ్చరించారు..ప్రవీణ్ నాయకత్వంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,కారుపై దాడి అనంతరం గురువారం విడుదల చేసిన ఆ ప్రెస్ నోట్ వివాదాస్పదమైంది..అందులో కౌశిక్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు...

### పోలీసుల యాక్షన్ ప్లాన్:

ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా అదనపు బలగాలతో మోహరించారు.

### జిల్లాలో కొనసాగుతున్న ఉత్కంఠ:

ఈ ఘటనతో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా హై అలర్ట్ కొనసాగుతుందనే చెప్పుకోవచ్చు. బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా భారీగా తరలివస్తుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఖిదేశం కోసం.. ధర్మం కోసంఖి అని చెప్పే నాయకులు అరాచకాలకు పాల్పడటం సరికాదని బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు.. మరోవైపు,ఈ దాడులను బీజేపీ సమర్థించుకుంటోందా లేక వ్యక్తిగత ఆవేశంతో జరిగినవి అనే కోణంలో చూస్తుందా అనే చర్చ జిల్లాలో కొనసాగుతుంది. ఏది ఏమైనా జిల్లా కేంద్రంలో ఒక ఎమ్మెల్యే కారుతో పాటు క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద దుమారాన్నే రేపుతోంది.





# అకాల వర్షం.. తడిసిన ధాన్యం

### ఈదురుగాల్లు గాలి బీభత్సం .. కూలిన స్తంభాలు హోర్డింగులు
### తడిసిన వరి ధాన్యం మొక్కజొన్న .. నేల రాలిన మామిడి నువ్వు పంట
### తడిసిన ధాన్యం మొక్కజొన్న కొనుగోలు చేయాలని రైతులు ధర్నా

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఈదురు గాలులు, అకాల వర్షంతో వరి ధాన్యం, మొక్కజొన్న తడిసి ముద్ద కాగా మామిడి కాయలు, నువ్వు పంట నేల రాలడంతో రైతులు లబోదివో అంటున్నారు. గాలి బీభత్సం, అకాల వర్షం గురువారం సాయంత్రం అకస్మాత్తుగా రావడంతో భీమారం బుగ్గారం మండలాలు విద్యుత్ స్తంభాలు విరిగిపడగా మెట్పల్లి లో హోర్డింగులు గాలిబీ బస్తానికి విరిగి నేలపై పడ్డాయి. ఎలాంటి ప్రమాదం, ప్రాణం నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. బీర్పూర్ ఇబ్రహీంపట్నం మెట్పల్లి రూరల్ జగ్గాసాగర్ ప్రాంతాలలో అధిక వర్షానికి వరి ధాన్యం వరదలలో కొట్టుకుపోయింది. గాలి బీభత్సం అకాల వర్షం కారణంగా జిల్లాలోని అనేక ప్రాంతాలలో వరి ధాన్యం మొక్కజొన్న తడిసి ముద్ద కాగా మామిడి కాయలు నువ్వు పంట నేలరాలాయి. తడిసిన ధాన్యం, మొక్కజొన్న పంటను భేషరతుగా కొనుగోలు చేయాలని జగిత్యాలలో రైతులు నిజాంబాద్ రోడ్డు లోని బీటు చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. పట్టణ సీఐ వేణుగోపాల్ ఎస్సై సధాకర్ ధర్నా ప్రాంతానికి చేరుకొని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేపిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. అకాల వర్షం ఈదురు గాలులు గాలి బీభత్సంతో గంట పైననే రోడ్డుపైన ప్రయాణికులు వెళ్లడానికి సాధ్య పడలేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అకాల వర్షంతో ధాన్యం కేంద్రాలలో వారి ధాన్యం తడిసిన విషయం తెలియడంతో అకస్మాత్తుగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మండలంలోని తక్కలపల్లి పోలాస కల్లెడ గ్రామాలలోని వారి ధాన్యం కేంద్రాలలోని ధాన్యం వర్షానికి తడవడంతో ధాన్యాన్ని పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు. తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని తెలపడంతో పాటు ధాన్యం కేంద్రాల నిర్వహాలు 24 గంటలు అందుబాటులో ఉండాలని వెను వెంటనే ధాన్యం తూకం వేసి లారీలలో రైస్ మిల్లు లకు తరలించాలని ఆదేశించారు.

# ఇంటి పర్మిషన్‌కు లంచం.

### ఏసీబీకి చిక్కిన కార్యదర్శి

**ఓదెల,ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు ఇంటి నిర్మాణ అనుమతి కోసం గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తూ రూ.20 వేలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి ఇందులో రూ.15 వేల నగదు, మరో రూ.5 వేలును ఫోన్‌పే ద్వారా తీసుకున్నట్లు ఫిర్యాదు అందడంతో కరీంనగర్ ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యదర్శి రామినేని కుమార స్వామిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి అనంతరం సిఐ తిరుపతి మాట్లాడుతూ పోత్కపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంక్వయిరీ చేయగా కుమారస్వామి 20 డిమాండ్ చేయగా ఇందులో 15 వేలు నగదు మరో 5 వేలు ఫోన్పే ద్వారా చెల్లించినట్టు తెలిసింది రెండు సంవత్సరాలుగా అప్లికేషన్ నిరాకరిస్తున్నాడని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో డిజిపి మేడం పర్మిషన్ తో గ్రామపంచాయతీ కార్యదర్శి కుమార్ స్వామి అదుపులో తీసుకొని కేసు రిజిస్టర్ చేసి ఇతని రేపు ఏసీబీ స్పెషల్ కోర్టు లో హాజరు పరుస్తామని తెలిపారు ఈ తనిఖీల్లో కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్, సీఐలు తిరుపతి, ప్రేమ్ కుమార్, పున్నం చందర్ సిబ్బంది పాల్గొన్నారు.



# అధిక ధరలకు స్టాంప్ పేపర్ల విక్రయం

అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

సబ్ రిజిస్ట్రార్‌కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లను ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయిస్తున్న స్టాంప్ వెండర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సబ్ రిజిస్ట్రార్ తిరుపతి నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టాంప్ పేపర్ల విక్రయాల్లో భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించాల్సిన స్టాంప్ పేపర్లను కొందరు వెండర్లు ఇష్టారాజ్యంగా అధిక ధరలకు అమ్ముతూ ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ముఖ్యంగా గోదావరిఖని లక్ష్మీనగర్ ప్రాంతంలో రూ.100 స్టాంప్ పేపర్‌ను రూ.150కు, రూ.50 పేపర్‌ను రూ.80కు, రూ.20 పేపర్‌ను రూ.30కు విక్రయిస్తున్నారని తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్లు, రుణాల ప్రక్రియలు, అఫిడవిట్లు, విద్యార్థుల ఉపకార వేతనాలు, ఉద్యోగ దరఖాస్తులు, ప్రభుత్వ పథకాల కోసం స్టాంప్ పేపర్లు తప్పనిసరి కావడంతో ప్రజలు గత్యంతరం లేక అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ధరలు ఎందుకు ఎక్కువగా వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే 'అవసరం ఉంటే తీసుకోండి.. లేకపోతే వెళ్లండి' అంటూ విక్రయదారులు సమాధానమి



స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్టాంప్ వెండర్లకు కమీషన్ ఇస్తున్నప్పటికీ అదనపు వసూళ్లకు పాల్పడటం దారుణమన్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో అక్రమాలు మరింత పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు జరిపే వారిపై లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు, జరిమానాలు వంటి కఠిన చర్యలు తీసుకునే చట్టాలు ఉన్నప్పటికీ అమలు లోపిస్తోందని విమర్శించారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్టాంప్ వెండర్లను ప్రజా సేవకులుగా పరిగణిస్తున్న నేపథ్యంలో అవినీతి నిరోధక చట్టం కింద కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న వెండర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లెనిన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్లే పాఠశాల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

డీఈఓ శారదకు విద్యార్థి సంఘాల ఫిర్యాదు

తప్పుడు ప్రచారాలతో తల్లిదండ్రులను

మభ్యపెడుతున్నారంటూ ఆరోపణలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రభుత్వ విద్యా శాఖ నియమ నిబంధనలు పాటించకుండా కొనసాగుతున్న ఒక్లే పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల నాయకులు పెద్దపల్లి జిల్లా విద్యాధికారి జి. శారదను కోరారు. ఈ మేరకు గురువారం డీఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బైరిమల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని జనగామ శివారులో నిర్వహిస్తున్న ఒక్లే పాఠశాల అనుమతులు, సౌకర్యాల విషయంలో అనేక అవకతవకలకు పాల్పడుతోందని ఆరోపించారు. విద్యా ప్రమాణాలు పాటించకుండా కేవలం హంగు ఆర్భాటాలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నం జరుగుతోందన్నారు. రంగురంగుల కరపత్రాలు, భారీ ఫ్లెక్సీలు, తప్పుడు ప్రకటనలతో విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని విమర్శించారు. పాఠశాలలో లేని సదుపాయాలను ఉన్నట్టుగా చూపిస్తూ అడ్మిషన్లు చేపడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఫిర్యాదుపై స్పందించిన జిల్లా విద్యాధికారి జి. శారద పూర్తి వివరాలు సేకరించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్నకొండ సాయి ఆజాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ 12వ వార్డు పరిధిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం డ్రైనేజీ కాలువలను ప్రత్యేకంగా శుభ్రం చేశారు. రాజీవ్ రహదారి పక్కన ఉన్న సాయి గణేష్ టిఫిన్ సెంటర్ నుంచి ఎస్‌బీఐ ఏటీఎం సమీపంలోని రాజు బైక్ మెకానిక్ వరకు డ్రైనేజీ నీటి ప్రవాహం నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన మున్సిపల్ అధికారులు జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగించి నీటి ప్రవాహాన్ని సక్రమంగా నిర్వహించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, కమిషనర్ టి. రమేష్, కౌన్సిలర్లు అమిరిశెట్టి శ్రావణి-రాకేష్, మాజీ వార్డు సభ్యుడు అమిరిశెట్టి తిరుపతి, మాజీ ఎంపీటీసీ అమిరిశెట్టి రాజలింగం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సోతుకు రమేష్, ఎం.డి. నయీమ్, పొన్నం తిరుపతి, ఆనంద్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, అధికారుల చొరవతో ట్రాన్స్ఫార్మర్ బిగింపు

వైకుంఠ దామం వద్ద నీటి ఎద్దడిలేకుండా చర్యలు

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఉన్న వైకుంఠ దామం(స్మశాన వాటిక) వద్ద గురువారం విద్యుత్ అధికారులు మినీ ట్రాన్స్ఫార్మర్ ను బిగించారు. గత సంవత్సర కాలం పైగా ఈ 15 కె.వి ట్రాన్స్ఫార్మర్ కాలిపోయింది. వైకుంఠ దామం వద్ద బోరు చెడిపోయింది. ఈ రెండు లేకపోవడంతో వైకుంఠ దామం వద్దకు దహన సంస్కారాలకు వచ్చిన వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ విషయాన్ని ఇటీవల పలువురు బాధితులు స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో వారు స్పందించి వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన 15 కెవి ట్రాన్స్ఫార్మర్ ను బిగించారు. అదే విధంగా ఈ ప్రాంతంలో బోరుకు బిగించిన వైరును దొంగలు ఎత్తుకెళ్లారు. దీనికి తోడు స్టార్టర్ చెడిపోయింది. వీటిని కూడా మరమ్మత్తులు చేస్తామని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. త్వరగతిన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ బిగింపుకు సహకరించిన మంథని విద్యుత్ డీ.ఈ వెగ్గాలం ప్రభాకర్ కు, ఏ.డీ.ఈ వంగల వెంకటనారాయణ కు, రామగిరి ఏ.ఈ క్నొరడ్ల.మహేందర్ రెడ్డి కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్పొరేషన్ నూతన సారథులను నియామకాన్ని స్వాగతించిన డాక్టర్ సముద్రాల



**రామగిరి ప్రభాతవార్త** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్పొరేషన్‌కు చైర్మెన్‌గా బసవరాజ్ శ్రీనివాస్, వైస్ చైర్మెన్‌గా పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించడాన్ని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి స్వాగతించారు. ఈ నియామకాల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లకు ఆయన కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## ఇద్దరు దొంగల అరెస్ట్ 12 లక్షల సొత్తు రికవరీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు ఆటో డ్రైవర్లను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు చింతకుంట బొమ్మకల్ కు చెందిన ఎండి మహమ్మద్, మహమ్మద్ మొయిన్ ఆటో డ్రైవర్ గా ఉపాధి పొందుతున్నారు. జల్సాలకు అలవాటు పడి చోరీలను వృత్తిగా ఎంచుకొని దొంగతనాలకు పాల్పడేవారు. గత సంవత్సరం జూలైలో చొప్పదండికి వెళ్లిన ఇద్దరు తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడి పరారయ్యారు. అప్పటినుంచి పరారీలో ఉన్న నిందితులిద్దరూ మూడు రోజుల క్రితం బొమ్మకల్లోని సిటిజన్ కాలనీలో చోరీకి పాల్పడి బంగారం వెండి వస్తువులు అపహరించారు. చోరీ సొమ్ము లోంచి కొంత బంగారం విక్రయించి వచ్చిన డబ్బులతో అవసరాలు తీర్చుకున్నారు. మరికొంత బంగారం ఫోన్ లను మహారాష్ట్రకు వెళ్లి అక్కడ విక్రయించాలని రైల్వే స్టేషన్ సమీపంలో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి ఏడు తులాల బంగారం 90 గ్రాముల వెండి రెండు మొబైల్ ఫోన్లో ఆటోను స్వాధీనం చేసుకున్నామని ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. వాటి విలువ 12 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. నిందితులిద్దర్నీ పై కేసుల్లో కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## క్యాంపు కార్యాలయంపై దాడి ఘటనలో కేసు నమోదు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసిన ఘటనలో బిజెపి నాయకులు కార్పొరేటర్లు పై కేసు నమోదు అయింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గురువారం జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలుసుకున్న బిజెపి కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కౌశిక్ రెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారు. క్యాంప్ కార్యాలయం గదిలో ఉన్న కౌశిక్ రెడ్డి పై కూడా దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై క్యాంప్ కార్యాలయం ఆఫీస్ బాయ్ గా పని చేస్తున్న ములుకుంట్ల రాజు లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజు ఫిర్యాదు పై యువ క్రాంతి, ఎడ్ల ప్రసన్న, గాజ శివరాం, బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ముజీబ్, బల్బీర్ సింగ్ టింకు, బండారి వేణు , సోమిడి వేణు ప్రసాద్, కర్రె అనిల్ గుగ్గిళ్ళ రమేష్ బండ రమణారెడ్డి లతోపాటు మరికొందరు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



చికిత్స పొందుతూ ఎనగందుల రాములు అనే రైతు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ భూమిని బుధవారం సాయంత్రం చదును చేస్తుండగా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన ఎనగందుల రాములు (57) రైతుకు జెసిబి తగలడంతో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. డ్రైవర్ అజాగ్రత్త, నిరక్ష్యంల్ల వలన రైతుకు జెసిబి తగిలి తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. మృతుని భార్య పుష్పలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# భీమారం యువ పరిశోధకుడి అరుదైన విజయం

## పల్లికొండ మహేష్‌కు పీహెచ్‌డీ

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రానికి చెందిన యువ పరిశోధకుడు పల్లికొండ మహేష్ పీహెచ్‌డీ పట్టా సాధించి గ్రామానికి పేరు తీసుకొచ్చారు. ఉత్తర తెలంగాణలో వాతావరణ మార్పులు వ్యవసాయంపై చూపుతున్న ప్రభావం అనే ముఖ్యమైన అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. "క్లైమేట్ చేంజ్ అండ్ ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ అగ్రికల్చర్ అఫ్ నార్త్ తెలంగాణ " అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ ఆయనకు పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసింది. ఈ పరిశోధనను ప్రొఫెసర్ ఏవీ. శశికళ మార్గదర్శకత్వంలో పూర్తి చేశారు. వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతం లోపాలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పంటల దిగుబడిపై పడుతున్న ప్రభావాలను మహేష్ తన పరిశోధనలో వివరంగా అధ్యయనం చేశారు. రైతులకు ఉపయోగపడే విధంగా ఈ పరిశోధన ఉండటంతో అధ్యాపకులు ప్రశంసించారు. ఈ పరిశోధన ఫలితాలు రైతులకు, వ్యవసాయ శాస్త్రవేత్తలకు, ప్రభుత్వ విధాన నిర్ణేతలకు ఎంతో మార్గదర్శకంగా ఉంటాయని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఒక సాధారణ గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి, సమాజానికి ఉపయోగపడే అంశంపై డాక్టరేట్ సాధించిన మహేష్‌ను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, మిత్రులు ఘనంగా అభినందించారు.

# జాతీయ స్థాయిలో భీమారం విద్యార్థుల సత్తా

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఇటీవల నిర్వహించిన 4వ సబ్ జూనియర్ నేషనల్ సెప్టో బాల్ టోర్నమెంట్‌లో విద్యార్థులు బాలే హన్సిక, ఎగుర్ల చాణిక్య అద్భుత ఆటతీరు ప్రదర్శించి కాంస్య పతకం సాధించారు. పోటీలోని కఠిన పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటూ చివరి వరకు పోరాడిన ఈ విద్యార్థులు తమ పట్టుదల, జట్టు స్ఫూర్తి, కష్టపడే తత్వాన్ని చాటిచెప్పారు. ఈ విజయం పాఠశాలలో క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. గణేష్ మాట్లాడుతూ, "మన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎప్పుడూ ప్రోత్సహిస్తున్నామనిషి, ఈ విజయం పాఠశాలకు మరింత గౌరవాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. విద్యార్థులను విజయపథంలో నడిపించిన వ్యాయామ ఉపాధ్యాయుడు సాయినాథ్‌తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను పాఠశాల అభినందించారు. హన్సిక, చాణిక్య సాధించిన ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలకు నాంది కావాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆకాంక్షి ంచారు.

# కోరుట్లలో గాలివాన బీభత్సం రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్టు, కూలిన గోడ

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలో గురువారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. పట్టణ శివారులోని రాయికల్ కోరుట్ల రోడ్డులో గల చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోగా, రాకపోకలకు అంతరాయం కలిగింది. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఓ ఇంటి ప్రహరీ గోడ కూలింది. ఈ అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో గల పంట వర్షానికి తడిసి ముద్దయింది. అకాల వర్షంతో పని నష్టపోగా ప్రభుత్వం పంటను కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ఒక్కసారిగా పెద్ద ఎత్తున గాలుపు దుమారం రావడంతో పట్టణవాసులు ఆందోళనకు గురయ్యారు. భానుడి భగభగ లతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతుండగా ఈ వర్షం కురవడంతో కొంత వాతావరణం చల్లబడింది.



# కల్వకోటలో ఘనంగా దుర్గమ్మ బోనాలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కల్వకోట గ్రామంలో గురువారం రోజు దుర్గమ్మకు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు భక్తిశ్రద్ధలతో నెత్తి మీద బోనాలు ఎత్తుకొని గ్రామవీధుల గుండా డప్పు చప్పులతో దుర్గమ్మ దేవాలయానికి వెళ్లి బోనాలు సమర్పించుకున్నారు. భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. పంటలు చేతికొచ్చే సమయం కావడంతో వాతావరణం అనుకూలించాలని, పంటలు ఏ ఆటంకం లేకుండా చేతికి రావాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ఆదే రవితేజ, వార్డు మెంబర్ చంద భూమక్క లు మజ్జిగను వితరణ చేశారు. గుడి దగ్గర రేకుల షెడ్డు నిర్మాణానికి నాగేల్లి మహేష్, కటకం మధు, రాచర్ల అరవింద్, తూమ్ అనిల్ ల ఆర్థిక సహాయంతో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

# ప్రీ స్కూల్ పిల్లల తల్లులకు ఇంటికి రేషన్

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రం లోని అంగన్వాడి సెంటర్లో గ్రామ సర్పంచ్ మకిలి దాస్ ఆధ్వర్యంలో గర్భిణిలు, బాలింతలకు ప్రీస్కూల్ పిల్లల తల్లులకు ఇంటికి రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో అంగన్వాడీ కేంద్రాలకు సెలవు కావడం వలన అన్ని సరుకులు ఇంటికి పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్ షైని, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, వార్డు సభ్యులు ఉరుమడ్ల మహేష్, బిఆర్ఎస్ నాయకులు చారి, అంగన్వాడీ టీచర్లు మకిలి స్వప్న, మెట్టు ధనలక్ష్మి ్మ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఓదెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీల హాజరు, పనుల నాణ్యత, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. కూలీలు సమయానికి హాజరై పనులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# కల్లూర్ లో పర్యటించిన అదనపు కలెక్టర్ రాజా గౌడ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామాన్ని గురువారం అదనపు కలెక్టర్ రాజా గౌడ్ పర్యవేక్షి ంచారు. గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను తనిఖీ నిర్వహించి, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, సదుపాయల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షి ంచి సంబంధిత అధికారులకు త్వరిత గతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో ఓదెల రామకృష్ణ, ఎంపీఓ రాజశేఖర్, సర్పంచ్ లతా, కార్యదర్శి సరిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



# బొమ్మ శ్రీ రామ్ ను అభినందించిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త :



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బొమ్మ శ్రీ రామ్ ను నియమించగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హైదరాబాదులో శ్రీ రామ్ ని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పరిశీలకుడు కత్తి వెంకటస్వామిని, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవిని గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఆర్టీఏ కార్యాలయనిర్మాణానికి నిధుల కోసం మంత్రిని కలిసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు. గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని సచివాలయంలో మంత్రి ని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఈ కార్యాలయ నిర్మాణం కోసం అందుబాటులో ఉందని, కావున తక్షణమే నిధులు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నిధుల మంజూరుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని కృష్ణారావు పత్రిక విలేకరులకు టెలిఫోన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్న ప్రభాకర్ కు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా జువ్వాడి నర్సింగరావు

## నియామక పత్రాన్ని అందజేసిన టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు నియామక పత్రాన్ని గురువారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో అందజేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అందజేశారు. తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పెద్దపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు విజయరామారావు, భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు సత్యనారాయణ రావు లను శాలువాలతో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సన్మానించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ తనపై నమ్మకం తో ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహార ఇంచార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు

# కుట్టుమిషన్ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంబించిన కలెక్టర్ కె.హరిత

**కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 7, ప్రభాతవార్త :**

కుట్టుమిషన్ శిక్షణ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం రెబ్బెన మండల కేంద్రంలో మహిళా సాధికారత సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణ ద్వారా మహిళలు జీవనోపాధిని పొందవచ్చని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు వస్త్రధారణపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారని, ఎంబ్రాయిడరీ డిమాండ్ ఉన్నందున మహిళలు కుట్టుమిషన్ శిక్షణ తీసుకోవడం ద్వారా జీవనోపాధి పొందవచ్చని తెలిపారు. కుట్టుమిషన్ల



శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, మహిళలకు శిక్షణ అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని, శిక్షణ పొందిన మహిళలు నలుగురికి ఉపాధి కల్పించాలని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికార దాసొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కుసుమ విజయ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డిజిటల్ జనగణన 2027 వేగవంతం

### 93.8శాతం స్వయం గణన పూర్తి

### కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడి

### శిక్షణ, హౌస్ లిస్టింగ్‌లో 100శాతం లక్ష్యం సాధన

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 07, ప్రభాతవార్త:**



జిల్లాలో డిజిటల్ జనగణన2027 ప్రక్రియ పకడ్బందీగా, వేగంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన జిల్లా పురోగతిని వివరించారు. కలెక్టరేట్ వీసీ హాల్ నుండి అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి ఈ సమీక్షలో పాల్గొన్నారు. జిల్లాలో స్వయం గణన ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చిందని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు 93.844 శాతం స్వయం గణన పూర్తయింది. మొత్తం 12,897 కుటుంబాల వివరాలను డిజిటల్ విధానంలో విజయవంతంగా నమోదు చేశారు. మిగిలిన కుటుంబాలను కూడా ఈ వారంలోనే పూర్తి చేసేలా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జనగణన కచ్చితత్వం కోసం సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టామని కలెక్టర్ అన్నారు. జనగణన విధుల్లో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు జిల్లావ్యాప్తంగా 44 శిక్షణా బ్యాచ్‌లు నిర్వహించారు. ఈ బ్యాచ్‌లు వంద శాతం లక్ష్యాన్ని చేరుకున్నాయి. డిజిటల్ యాప్ వినియోగం, డేటా ఎంట్రీ, ప్రశ్నావళిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించామని వివరించారు. క్షేత్రస్థాయి నిర్వహణకు కీలకమైన హౌస్ లిస్టింగ్ బ్లాక్ డీమార్కేషన్ ప్రక్రియను రికార్డు స్థాయిలో పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 1551 హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల డీమార్కేషన్‌ను ఆన్‌లైన్ పోర్టల్‌లలో వంద శాతం అప్‌లోడ్ చేశారు. దీంతో ఇంటింటి సర్వేకు స్పష్టమైన మ్యాపింగ్ సిద్ధమైంది. జనగణన విధులు నిర్వహించే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవసరమైన కిట్ల పంపిణీ వేగంగా జరుగుతోందని కలెక్టర్ చెప్పారు. ట్యాబ్‌లు, ఐడీ కార్డులు, మాన్యువల్స్‌తో కూడిన కిట్లను మండలాల వారీగా అందజేస్తున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా హెల్ప్‌డెస్క్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సి పి ఓ జీవరత్నంతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జనగణన 2027 షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి ఈ సందర్భంగా సూచించారు. డిజిటల్ జనగణనలో జిల్లా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా విజ్ఞప్తి చేశారు.

# గోదాముల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో, మే 7, ప్రభాతవార్త:**

వరి ధాన్యం నిల్వచేసే గోదాముల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండలం గుండ్లపహాడ్, బెల్లంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం నిల్వ గోదాములను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణ లతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి తీసుకున్న ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదాములలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 10 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, సుముఖ్ గోదాం సామర్థ్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండగా, ఇతర గోదాముల సామర్థ్యం మొత్తం 61 వేల మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఈ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు



తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూభారతి రెవెన్యూ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. భూ సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జిల్గుల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఏసీపీ

**పెద్దపల్లి-ప్రభాతవార్త:**

పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేటలో వెలసిన శ్రీ జిల్గుల మల్లికార్జున స్వామి వారిని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఏసీపీకి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు



నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు. దర్శనం అనంతరం పండితులు ఏసీపీకి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## వైద్యరంగం బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

**మంచిర్యాల బ్యూరో, మే 7, ప్రభాతవార్త:**

ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆసుపత్రుల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, పనులు మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తూ గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలో స్థానిక గ్రామ పరిధిలోని 462 సర్వే నంబర్ లోని1.19 గంటల ప్రభుత్వ భూమిని సర్వేర్ తో హద్దులు వేసి గ్రామ పంచాయతీ కి అప్పగించాలని తహసీల్దార్ కు స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ వినతి పత్రం ఇచ్చారు ఇట్టి భూమిని రైతుల సౌకర్యం కొరకు మార్కెట్ యార్డ్ కు వినియోగించాలని పాలకవర్గం తీర్మానం చేసినట్లు తెలిపారు అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో ఆయుర్వేదిక్ హాస్పిటల్ కోసం 3 గుంటల స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేసినారు అనంతరం తహసీల్దార్ ధీరజ్ కుమార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య కు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ వార్డ్ సభ్యులు గొర్ల శ్రీనివాస్, రాపెల్లి రాజయ్య, ప్యాక్ డైరెక్టర్ చింతం స్వామి బుద్దే రవి, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎన్పీడీసీఎల్ మరింత చేరువ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



రైతులకు విద్యుత్ సేవలను మరింత చేరువ చేసేందుకు ఎన్పీడీసీఎల్ పలు కార్యక్రమాలు చేపడుతోందని ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్ తెలిపారు. రైతు వారోత్సవాల్లో భాగంగా పీఎం కుసుమ్, సౌర విద్యుత్ పథకాలపై రైతు వేదికల్లో అవగాహన కల్పించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఓఆర్‌సీ చార్జీలను రద్దు చేసి కిలోవాట్‌కు రూ.1000తో కనెక్షన్లు ఇస్తున్నామని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాల ద్వారా రైతులు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామని, తడి చేతులతో విద్యుత్ పరికరాలు తాకరాదని, తెగిపోయిన తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. పాత వైర్లు, ప్రమాదకర లైన్ల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.

## హిందూ సంఘటిత శక్తి ప్రదర్శనకు హనుమాన్ శోభాయాత్ర నాంది కావాలి

### యోగా టీం ఆర్గనైజర్ అమరగాని ప్రదీప్ కుమార్

**జూలపల్లి,ప్రభాతవార్త:**ఈనెల 9వతేదీన జూలపల్లి మండల కేంద్రంలో నిర్వహించే హనుమాన్ శోభాయాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చేసి,హిందూ సమాజ సంఘటిత శక్తిని ప్రదర్శించాలని స్థానిక యోగ టీం ఆర్గనైజర్ అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు.ఈ మేరకు గురువారం జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక యోగా టీం సభ్యులతో కలిసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తొలిసారిగా భారీ హనుమాన్ విగ్రహంతో జూలపల్లిలో శోభాయాత్ర చేపడుతున్నట్లు కులాలకతీతంగా,వర్గాలకతీతంగా యాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి హిందువు పైన ఉందని చెప్పారు.సనాతన ధర్మ పరిరక్షణ కోసం,హిందూ సమాజ సంఘటిత శక్తి కోసం వీరహనుమాన్ శోభాయాత్రను చేపడుతున్నారని దానిలో మనమందరం భాగస్వాములు కావాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.యోగా టీం సభ్యులు కనపర్తి రాజేందర్,ఎలిగేటి శ్రీనివాస్,పాఠకుల అనిల్, కైలాసం శ్రావణ్,ముత్యాల వేణు,వొల్లాజీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే నా లక్ష్యం

## సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

హైకోర్టు ఉత్తర్వుల మేరకు మెట్‌పల్లి సింగిల్ విండో చైర్మన్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన కొమిరెడ్డి తిరుపతిరెడ్డి గురువారం ప్రభాతవార్త తో ప్రత్యేకంగా మాట్లాడారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణ, సహకార సంఘ బలోపేతం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో చైర్మన్‌లను తొలగించిన నేపథ్యంలో పలువురు హైకోర్టును ఆశ్రయించగా, ఎన్నికలు నిర్వహించే వరకు పాత చైర్మన్‌లకే బాధ్యతలు అప్పగించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు తిరుపతిరెడ్డి మళ్లీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త తో మాట్లాడుతూరైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు, రుణాలు అందేలా చర్యలు తీసుకుంటాం. సహకార సంఘాన్ని మరింత పారదర్శకంగా నిర్వహిస్తాం.



రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత" అని అన్నారు. ప్రశ్న: హైకోర్టు తీర్పును ఎలా చూస్తున్నారు? తిరుపతిరెడ్డి: "న్యాయస్థానంపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. రైతుల, సభ్యుల అభీష్టం మేరకే మళ్లీ బాధ్యతలు స్వీకరించాను. చట్టపరమైన విధానంలోనే ముందుకు సాగుతాం." ప్రశ్న: భవిష్యత్తులో సింగిల్ విండో ద్వారా ఏ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తారు? తిరుపతిరెడ్డి: "రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు అందించడం, వ్యవసాయానికి అవసరమైన సేవలను వేగంగా అందించడం మా ప్రధాన కర్తవ్యం. ప్రతి రైతుకు సహకార సంఘం అండగా నిలుస్తుంది. **ప్రశ్న:** రాజకీయంగా ఈ పరిణామాన్ని ఎలా భావిస్తున్నారు?

**తిరుపతిరెడ్డి:** ఇది రాజకీయ అంశం కంటే రైతుల సంక్షేమానికి సంబంధించిన విషయం. సభ్యుల నమ్మకంతోనే నేను కొనసాగుతున్నాను. రైతుల ప్రయోజనాలే నాకు ముఖ్యం." ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు, సహకార సంఘ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని తిరుపతిరెడ్డికి అభినందనలు తెలిపారు.

# అకాల వర్షంతో మెట్‌పల్లిలో బీభత్సం

## ఈదురు గాలులకు చెట్లు కూలి రాకపోకలకు అంతరాయం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షం, భారీ ఈదురు గాలులు ప్రజలను భయాందోళనకు గురి చేశాయి. ఒక్కసారిగా వాతావరణం మారి బలమైన గాలులు వీయడంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెట్లు రోడ్లపై కూలిపోయాయి. దీంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదే సమయంలో పట్టణంలోని ఓ భవనానికి మరమ్మత్తులు చేపడుతున్న సమయంలో ఉపయోగిస్తున్న ఇనుప పరంచ ఈదురు గాలుల ప్రభావంతో కరెంటు వైర్లపై పడిపోయింది. దీంతో విద్యుత్ లైన్లకు అంతరాయం ఏర్పడి పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా



నిలిచిపోయింది. సమాచారం అందు కున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిం చారు. మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ ప్రమాదం మరింత పెరగకుండా విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసి మరమ్మత్తు పనులు చేపట్టారు. మున్సిపల్ సిబ్బంది రోడ్లపై పడిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. అకాల వర్షం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో విద్యుత్ లేకపోవడంతో వ్యాపారులు, స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు.




# గజమాలతో జువ్వాడి నర్సింగరావును సన్మానించిన రైసోద్దీన్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాడి నర్సింగరావు నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైసోద్దీన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా గజమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రైసోద్దీన్ మాట్లాడుతూ జువ్వాడి నర్సింగరావు చేస్తున్న సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జువ్వాడి నర్సింగరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నవీన్, కోఆప్షన్ సభ్యులు మాధవరెడ్డి, బర్ల వంశీ, సూరి, అజర్, కాసిఫ్, ఉమేష్ తదితరులు పాల్గొని జువ్వాడి నర్సింగరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయండి

## బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

హైదరాబాదులో ఈనెల 10వ తేదీన జరగనున్న ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒరుగంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒరుగంటి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను వివరిస్తూ, త్వరలో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. దళితుల పక్షపాతి నరేంద్ర మోడీ అని మాట్లాడుతూ, భారత ప్రధానిగా మూడవసారి ఎన్నికైన తర్వాత తెలంగాణకు వస్తున్న నరేంద్ర మోడీ, సుమారు రూపాయలు 8వేల కోట్ల అభివృద్ధి పనులను జాతికి అంకితం చేయనున్నారని తెలిపారు. దళిత సంక్షేమం, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీజేపీ పనిచేస్తోందని, కాంగ్రెస్ ఎన్నడూ అంబేద్కర్ను గౌరవించలేదని విమర్శించారు. బీజేపీ హయాంలోనే అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థాలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. విద్యార్థులకు చేయూతను అందించడానికి అంబేద్కర్ ఓవర్సీస్‌ఖి పథకం ద్వారా దళిత విద్యార్థులకు విదేశీ విద్య కోసం అండగా ఉంటున్నామని తెలిపారు. తెలంగాణలోని 59 దళిత కులాలు ప్రధాని మోడీకి బ్రహ్మరథం పడుతున్నాయని ఆయన వెల్లడించారు. అలాగే ఎంపీ అరవింద్ ఎల్లప్పుడూ మోడీ నిర్ణయాలకు లోబడే పనిచేస్తున్నారని, బండి సంజయ్‌ను విమర్శించే హక్కు ఎవరికీ లేదు. కేసీఆర్ తీరుపై విమర్శలు వచ్చినప్పుడు నోరు మెదపని వారు, బీజేపీ నేతలపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రధాని రానున్నారని, ఈ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వ సహకారం లేనిదే రాష్ట్ర పాలన సాగడం లేదని, జగిత్యాల, కోరుట్ల మున్సిపాలిటీలకు కేంద్రం నుండి భారీగా నిధులు వచ్చాయని గుర్తుచేశారు. పసుపు బోర్డుకు ఎంపీ అరవింద్ ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాద్ రీజియన్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయించారని కొనియాడారు. అలాగే కేంద్ర విద్యాలయంపై ఆటంకాలు ఏర్పడుతున్నాయని, చలిగల్‌లో కేంద్ర విద్యాలయం ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్థలం కేటాయించకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో బీజేపీ సాధిస్తున్న విజయాలు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతున్నాయని, తెలంగాణలోనూ అదే దిశగా అడుగులు వేస్తామని నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. అనూప్ రావు, మ్యాదరి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు, కొక్కు గంగాధర్ పట్టణ అధ్యక్షులు, జంబర్తి దివాకర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి, డా. పుప్పాల శ్రీనివాస్ ఎస్సైఆర్ జిల్లా కన్వీనర్, శ్రీనివాస్ ఫ్లోర్ లీడర్, పిండేరు భానుప్రియ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి, రాగిలా సత్యనారాయణ సీనియర్ నాయకులు, గాదాసు రాజేందర్ పట్టణ ఉపాధ్యక్షులు, పుష్ప రెడ్డి పట్టణ కార్యదర్శి, గట్టెపల్లి జ్ఞానేశ్వర్ సీనియర్ నాయకులు, మద్రిపల్లి సత్యం, కస్తూరి సత్యం, తడగొండ అంజయ్య, తరాల మహేష్, బండ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరగాలి

## మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

## సుల్తానాబాద్‌లో ఘనంగా ముగిసిన ఎస్‌పీఎల్ టోర్నీ

## రూ.లక్ష ప్రైజ్ మనీ కైవసం చేసుకున్న రాహిల్ కింగ్ లెవెన్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరగాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. కీ.శే. అల్లాడి అరవింద్‌రావు స్మారకార్థం గర్రెపల్లి పాక్స్ చైర్మన్ జూపల్లి సందీప్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో రాహిల్ కింగ్ లెవెన్ జట్టు 20 పరుగుల తేడాతో యంగ్ స్టార్ క్రికెట్ క్లబ్ పెద్దపల్లిపై విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాహిల్ కింగ్ లెవెన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 133 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన యంగ్ స్టార్ క్లబ్ జట్టు 113 పరుగులకే పరిమితమైంది. దీంతో విజేతగా నిలిచిన రాహిల్ కింగ్ లెవెన్ జట్టుకు రూ.1 లక్ష నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దాసరి మనోహర్‌రెడ్డి విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. టోర్నీ నిర్వహణలో కృషి చేసిన జూపల్లి సందీప్‌రావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్లాడి వెంగళరావు, గుణపతి, సర్పంచులు భూమేష్, ఉజ్జ సంపత్, గుడుగుల సతీష్, కర్రీ కుమార్, ఉత్తమ కుమారి, రాజమల్లు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సూర శ్యామ్, మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రమోళి, శీలం శంకర్, కుమార్ కిషోర్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి రైతు సేంద్రియ ఎరువులు వాడాలి

కాల్వ శ్రీరాంపూర్. ప్రభాతవార్త:

ప్రతి రైతు సేంద్రియ ఎరువులు వాడి అధిక దిగుబడి సాధించాలని మండల విద్యాధికారి సంధ్య శాస్త్రవేత్త డాక్టర్ నవ్య లు అన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలం లోని పెగడపల్లి కిష్టంపేట్ రైతు వేదికలలో రైతు వారం కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. నేల ఆరోగ్య పరిరక్షణ కు తీసుకోవలసిన జాగ్రత్తలు వరి కొయ్యలు కాల్చడం వలన జరిగే నష్టాలు, రసాయన ఎరువుల వలన జరుగు నష్టాలు కొయ్య కాలు నేలలో కలియ దున్నడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. పంట మార్పిడి విధానాన్ని అలవాటు చేసుకోవాలని వారు ఈ సందర్భంగా రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు విద్యుత్తును ఆదాయాలని ఏవైనా సమస్యలు ఉంటే మాకు తెలపాలని విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలని రైతులకు సూచించారు వాన కాలంలో వ్యవసాయ పంప్ సెట్ లు స్టార్టర్ల దగ్గర జాగ్రత్తగా ఉండాలని రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈవో సతీష్ సర్పంచులు గాజుల మోహన్ ఆరెల్లి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు అండగా ఉంటాం

.అర్హులందరికీ త్వరలో ఉపకరణాలు అందిస్తాం
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు త్వరలో సైకిల్ పంపిణీ చేస్తాంది

సిరిసిల్ల బ్యూరో , మే 07, ప్రభాతవార్త

దివ్యాంగులకు అండగా ఉంటామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భరోసా ఇచ్చారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ సీఎస్ఆర్ కింద దివ్యాంగులకు రూ. 83 లక్షల విలువైన 813 ఉపకరణాలు అందించగా, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే కళామందిరంలో గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిల్స్, సుగమ్య కేన్, స్మార్ట్ ఫోన్, ఇతర పరికరాలు అందజేశారు.ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని, దివ్యాంగుల కోసం రూ. 1600 కోట్లు వెచ్చించదని తెలిపారు. దివ్యాంగులకు ఇప్పటికే సహాయ పరికరాలు ఇచ్చామని, భవిష్యత్తులో అర్హులందరికీ ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఎంతో మంది దివ్యాంగులు ఆత్మ స్థైర్యం, మనోధైర్యంతో ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. దివ్యాంగులకు అందరూ మద్దతుగా ఉండాలని, వారిలో స్ఫూర్తి నింపాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇస్తున్నామని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, డ్రాప్ ఔట్ ఉండవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ మేరకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు



ఈ ఏడాది కూడా సైకిల్ లు ఇస్తామని, ఈ ఏడాది 15 వేలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులకు అభినందనలు తెలియజేశారు.ఉపకరణాలతో మరింత ముందుకు వెళ్లాలిశిబిరంలో పంపిణీ చేసే ఉపకరణాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని మరింత ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సుగమ్య భారత్ ... స్వశక్త భారత్ లో భాగంగా దేశ నిర్మాణం, అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు జిల్లాలో ఆరు శిబిరాలు ఏర్పాటు చేశామని, వైద్య పరీక్షలు చేయించి అర్హులను గుర్తించామని తెలిపారు. ఈ ఉప కరణాలతో దివ్యాంగులకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో 10 మంది దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యూ డీ ఐ డీ కేంద్రంలో అన్ని వసతులు కల్పించామని, వైకల్య నిర్ధారణ పరీక్షలు ప్రతి నెలా చేయిస్తున్నామని తెలిపారు

# సిరిసిల్ల వార్త

## ఘనంగా పోచమ్మ బోనాలు

.తంగళ్ళపల్లి,ప్రభాత వార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బీరప్ప జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని కురుమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా తీశారు. డప్పు చప్పుళ్లతో మహిళలు నెత్తిన బోనాలతో బైండ్ల వారి ఆటపాటలతో,యువకులు నృత్యాలు చేస్తూ అమ్మవారి ఆలయానికి ర్యాలీగా వెళ్లి మొక్కులు సమర్పించారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి పంటలు బాగా పండాలని,వర్షాలు సమృద్ధిగా పడాలని,గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు,నాయకులు,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలములోని కొనుగోలు కేంద్రాలలో పేరుకుపోయిన వరి ధాన్యాన్ని త్వరిత గతిన తూకం జరిగేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వాహకులను ఆదేశించారు.మండలములోని పెద్దలింగాపూర్, రామాజీపేట,అనంతారం గ్రామాల కొనుగోలు కేంద్రాలను గురువారం సందర్శించారు. కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి, పలు సూచనలు చేశారు.ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండల పరిధిలోని తాళ్లపెల్లి, చింతలకుంటపల్లెలో ఉన్న రైస్ మిల్లులను తనిఖీ చేశారు.ధాన్యం



దిగుమతి ఇతర అంశాలపై ఆరా తీశారు.కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే అన్ లోడ్ చేసి లారీలను తిరిగి కేంద్రాలకు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాచకట్ల సురేష్ తో పాటు ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు,సిబ్బంది పాల్గొన్నారు

## అక్రమ అరెస్టులు సరికాదు



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.అక్రమ అరెస్టులు సరికాదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ బింకర్ రాజన్న అన్నారు.ఈ మేరకు సిరిసిల్లలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటన నేపథ్యంలో తంగళ్లపల్లి మండల బిఆర్ఎస్ నాయకులను తంగళ్ళపల్లి,సిరిసిల్ల పోలీసులు గురువారం ముందస్తుగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొన్నారు.అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,తంగళ్ళపల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పూర్మాని రాజశేఖర్ రెడ్డి,జిల్లా సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,తంగళ్ళపల్లి ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,నాయకులు పడిగల రాజు,నవీన్ రావు,అడగట్ల భాస్కర్,శాగ దేవేందర్,అమర్ రావు,శ్రీకాంత్ రావు,కృష్ణారెడ్డి మోతే మహేష్ యాదవ్, కదారి నవీన్ రెడ్డి,బొడ్డు శ్రీధర్,తాజ్,ఆఫ్రోజ్,అబుకర్,బాబు తదితరులున్నారు

## ప్రమాదవశాత్తు కోనేటిలో మునిగి హనుమాన్ మాలదారుడి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

హనుమాన్ మాల దీక్ష యువకుడికి అప్పుడే నూరేళ్లు నిండాయి. ప్రమాదవశాత్తు కోనేటిలో మునిగి హనుమాన్ మాలాదారుడు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి గంభీరావుపేట మండలంలో చోటు చేసుకుంది. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంచనూర్ గ్రామానికి చెందిన నీ రడీ వినయ్ (16) యువకుడు ప్రమాదవశాత్తు మృత్యువాతకు గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే హనుమాన్ దీక్ష తీసుకున్న యువకుడు వినయ్ సిద్దిపేటలోని తన అమ్మమ్మ వద్ద ఉంటున్నాడు. హనుమాన్ దీక్ష తీసుకున్న వినయ్, మరో ఎనిమిది మంది తోటి స్వాములతో కలిసి మల్లారెడ్డిపేటలోని హనుమాన్ ఆలయ దర్శనానికి వచ్చాడు. ఆలయ ప్రాంగణంలోని కొలనులో స్నానం చేసేందుకు దిగిన వినయ్‌కు ఈత రాకపోవడంతో ఒక్కసారిగా నీటిలో మునిగిపోయాడు. గమనించిన తోటి స్వాములు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. వినయ్ నీటిలో మునిగి ప్రాణాలు విడిచాడు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. సంఘటన విషయం తెలియడంతో వినయ్ తల్లిదండ్రులు బంధువులు హుటాహుటిన తరలివచ్చి బోరున విలపించారు

## పూస్తె మట్టెలు వితరణ

ముస్తాబాద్ ప్రభాత వార్త:



పోతుగల్ గ్రామములో నిరుపేద కుటుంబానికి చెందిన భూపెల్లి పర్షారాములు లక్ష్మి దంపతుల కుమార్తె భార్గవి వివాహం ఈ నెల 14 న ఉన్నందున వీరి కుటుంబ పరిస్థితిని పోతుగల్ ఉప సర్పంచ్ కోలకృష్ణ చిటినేని వెంకటేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్లగా గురువారం పూస్తె మట్టెలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో గూడెం సర్పంచ్ తాటిపెల్లి శంకర్, విద్యాసాగర్ రావు,అంజన్ రావు,చిటినేని శ్రీనివాస్ రావు,చీకోటి మహేష్,సంతోష్ రెడ్డి, లో అంజ గౌడ్,లు పాల్గొన్నారు

# కేటీఆర్ చొరవతో ప్రభుత్వ పాఠశాల పనులు ప్రారంభం

..తంగళ్ళపల్లి ప్రభాతవార్త..

మాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల పనులు పున ప్రారంభమయ్యాయి.ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల కార్పొరేట్ స్థాయిలో ఉండాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ నూతన బిల్డింగ్ నిర్మాణ కోసం సి ఎస్ ఆర్ నిధుల నుంచి 10 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టారు.కాగా ఈ క్రమంలో గత రెండు సంవత్సరాల క్రితం ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో పాఠశాల నిర్మాణం పనులు మధ్యలోనే నిలిచిపోయాయి.ప్రభుత్వం,కాంట్రాక్టర్ ఆగిన పాఠశాల నిర్మాణ పనులను పట్టించుకోకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందిగా మారింది.ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామపంచాయతీ పాలకవర్గం పాఠశాలను సందర్శించి పాఠశాల సమస్యలు కేటీఆర్ కు విన్నవించగా కేటీఆర్ ప్రతినిధిగా కొండూరి సాంకేత్ రావ్ పాఠశాల కు వచ్చి పరిశీలించారు.ఈ విషయాన్ని కేటీఆర్ దృష్టికి సాంకేత్ రావు తీసుకువెళ్లగా కేటీఆర్ తక్షణమే స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడి పాఠశాల పనులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకున్నారు.పాఠశాల వేసవి సెలవుల అనంతరం విద్యార్థులకు తరగతి గదులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.కేటీఆర్ సూచన మేరకు పాఠశాల పునర్నిర్మాణ పనులకు భూమి గురువారం పూజ చేశారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న,ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,వార్డు సభ్యులు పసుల వేణు,బిఆర్ఎస్ నాయకులు పడిగెల రాజు,బండి జగన్,భానుమూర్తి,కందుకూరి రాములు,నేరెళ్ల అనిల్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుముల శంకరయ్య,మీస రవి తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ధాన్యం అన్లోడింగ్ లో రైస్ మిల్లర్లు ఆలస్యం చేయవద్దు

ధాన్యం సెంటర్లలో రైతులకు మోలిక వసతులు కల్పించాలి

సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా దాన్యం కొనుగోలు లో వేగం పెంచాలని సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు యాసంగి రబీ (202526) వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, రవాణా తదితర అంశాలపై గురువారం సంబంధిత అధికారులతో సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, బి. సత్య ప్రసాద్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ..యాసంగి రబీ (202526) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని మోలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా గన్నీ బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు సమృద్ధిగా ఉండాలని పేర్కొన్నారు. ధాన్యం నిల్వలు మరియు రవాణా ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం జరగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు అనంతరం మిల్లులకు తరలింపు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పూర్తి స్థాయిలో అందేలా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని తెలిపారు.సంబంధిత అధికారుల నుండి జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు తెలిపిన వివరాలకు వాస్తవంగా క్షేత్రస్థాయి లో ఉన్న పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బంది కలుగుతే సంబంధిత



మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడ కూడా ధాన్యం కొనుగోళ్ల ఆలస్యం కాకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని అన్నారు.అధికారులు బాధ్యతాయుతంగా పని చేస్తూ కొనుగోళ్ల విజయవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. రైస్ మిల్లులకు కావలసిన సదుపాయాలు కల్పిస్తామని అలాగే రైస్ మిల్లర్లు తెలిపిన క్రమంగా రైస్ మిల్లులో అన్లోడ్ జరుగుతలేదని, కొన్ని లారీలు గంటల తరబడి మిల్లుల వద్ద వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తీవ్రంగా హెచ్చరించారు. ఎక్కడ కూడా ధాన్యం బస్తాలు కటింగ్ కానీ లారీలు ఆపడం కానీ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత వారం కంటే ఇప్పటికి కొంత మెరుగైన పరిస్థితి ఉందని మరియు రానున్న అకాల వర్షాల దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు అందరూ హమాలీలను పెంచుకొని వీలైనంతవరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మరియు అధికారులకు సహకరిస్తూ వరి ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల నుంచి వచ్చిన యాసంగి రబీ (202526) ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, రవాణా వాహనాలు, హమాలీలు అందుబాటులో ఉంచి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల యజమానులు, ట్రాన్స్పోర్ట్ యజమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

-సోలార్ పంపు సెట్లను పరిశీలించిన

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఖిప్రజా పాలనప్రగతి ప్రణాళిక రైతు వారంఖికార్యక్రమంలో భాగంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో "పీఎం కుసుమ్" పథకంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రైతు వేదిక ఆవరణలో ప్రదర్శనకు ఉంచిన సోలార్ పంపు సెట్లను పరిశీలించి,వాటి పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతుల సంక్షేమం గురించి ప్రస్తావిస్తూ,పర్యావరణానికి హాని కలగకుండా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని,రైతులు పీఎం కుసుమ్ వంటి నూతన అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక పద్ధతులను పాటించి సాగు ఖర్చు తగ్గించుకోవాలని,తద్వారా అధిక లాభాలు గడించాలని ఆకాంక్షి ంచారు.అలాగే గ్రామంలో అర్హులైన 1800 మంది రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోని సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేరవేస్తామని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, జగిత్యాల నియోజకవర్గంలో ఇప్పటికే 78 వేల ఇళ్లకు,ఒక్క పొలాస గ్రామంలోనే వెయ్యి ఇళ్లకు ఈ పథకం వర్తిస్తోందని వెల్లడించారు.నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని,త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల చొప్పునఖిఇందిరమ్మ బీమాఖి పథకాన్ని అమలు చేయబోతున్నామని ప్రకటించారు.మహిళా సంక్షేమంపై మాట్లాడుతూ, మహిళా సమాఖ్య సభ్యులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, సభ్యులు మరణిస్తే వారి కుటుంబాలకు అందే బీమా సదుపాయాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య,డీఏఓ భాస్కర్,సర్పంచ్ శంకర్,విద్యుత్ శాఖ ఎస్ఈ సుదర్శన్,ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, డీఈ గంగారం,ఏడీఏ తిరుపతి నాయక్,ఏడీఈ జవహర్ నాయక్,ప్రొఫెసర్ సుజాత,సైంటిస్ట్ రవి, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,రౌతు గంగాధర్,చిర్ర నరేష్, జయరామ్, సురేష్, గంగారెడ్డి,వెంకట రెడ్డి, భారతపు భూమయ్యా,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధిపై మెప్మా రిసోర్స్ పర్సన్స్‌తో సమీక్ష సమావేశం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ మరియు మెప్మా కార్యక్రమాల అమలుపై మెప్మా రిసోర్స్ పర్సన్స్ తో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి సమీండ్ల వాణి శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పట్టణంలోని మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెప్మా అధికారులు, రిసోర్స్ పర్సన్స్ ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి రిసోర్స్ పర్సన్స్ సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుధ్యం, పరిశుభ్రత నిర్వహణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ శ్రీ సత్య ప్రణవ్ మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి మహిళకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టణ అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర మరింత పెరగాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో టి.యం.సి రజిత, సి.ఓలు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల వార్త

# కన్నతల్లిని కొట్టి ఇంట్లోంచి గెంటేసిన కర్కష కొడుకు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన కాముని లక్షి ్మ (70) అనే వృద్ధ తల్లిని కొడుకు శ్రీనివాస్ కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగా జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. అయన సాయం తో ఆర్డీవో కు ఫిర్యాదు చేసింది. అనంతరం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో ఆ వృద్ధ తల్లి విలేకరులతో మాట్లాడుతూ నా భర్త మరణించిన పరిస్థితి లో నాకు ఆరుగురు కొడుకులు ఉన్నప్పటికీ వారు నన్ను పోషించడం లేదని, అనారోగ్యం తో ఉన్న నాకు ఎలాంటి వైద్య ఖర్చులు పెట్టడం లేదని,నా మూడవ కుమారుడు శ్రీనివాస్ నన్ను కొట్టి ఇంట్లోంచి గెంటి వేశాడని, రోదిస్తూ, వారిపై చర్యలు తీసుకోని నాకు న్యాయం కోసం సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయంతో ఆర్డీ ఓ కు ఫిర్యాదు చేయగా నా మూడో కొడుకు పై కేసు నమోదు చేశారని, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయం తో జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేస్తానని తెలిపింది. ఫిర్యాదు మేరకు వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం సెక్షన్ 2(), సెక్షన్ 23 కింద తల్లి ని పోషించని కొడుకులపై, తల్లిని కొట్టి ఇంట్లోంచి గెంటివేసిన మూడో కొడుకుపై వృద్ధుల సంరక్షణ చట్టము కింద కేసు నమోదు అయినట్లు, తల్లి దండ్రుల ను నిరాధరణ కు గురిచేసే వారికి 6నెలల జైలు శిక్ష విధించే అధికారం ఆర్డీవో కు ఉందని, తల్లి దండ్రుల నుంచి కొడుకులు తీసుకున్న ఆస్తులను తిరిగి తల్లి దండ్రుల పేరిట మార్చేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు.వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి,ప్రతి నిధులు గౌరి శెట్టి విశ్వనాథం, కే. సత్యనారాయణ, బొబ్బాటి కరుణ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వివాహ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను గురువారంజగిత్యాల మాజీ



మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్యలు కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

**మల్యాల/ ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 19న నిర్వహించిన ఆదర్శ పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి అర్హత పరీక్ష లకు సంబంధించి ఫలితాలు గురువారం విడుదల అయ్యాయని మల్యాల మండలం నూక పల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య తెలిపారు, ఈ అర్హత పరీక్షలకు హాజరైన విద్యార్థుల మార్కులతోపాటు మెరిట్ వివరాలు తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని, పరీక్ష రాసిన విద్యార్థులు తమ అర్హత ఫలితాలను తెలుసుకోవాలని సూచించారు,



## దాడుల సంస్కృతి..
## ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు..

### రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్య దేశంలో.. పాలకులు అధికార పగ్గాలు చేతికి రాగానే, ప్రజలకు సేవకులమన్న విషయాన్ని మర్చిపోయి, యాజమానుల్లా వ్యవహరిస్తున్నారని, ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలపై దాడుల సంస్కృతి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బండ శ్రీనివాస్ గురువారం బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్, హుజూరాబాద్ క్యాంపు కార్యాలయాలపై జరిగిన దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్, హుజూరాబాద్ సింగిల్‌విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, సరిగొమ్ముల వెంకటేష్‌లు బిజెపి పార్టీ నేతలు చేసిన దాడులపై సమావేశంలో నిప్పులు చెరిగారు.

ప్రజాస్వామ్యంలో విమర్శలు చేస్తే.. దానికి ప్రతి విమర్శగా ప్రజలు మెచ్చే విధంగా ఉండాలే తప్ప.. ప్రశ్నించిన పాపానికి కార్యాలయాలపై దాడులు చేయడం ఆస్తులు ధ్వంసం చేయడం ఏ రాజ్యాంగంలో రాసి ఉందని బండ శ్రీనివాస్ బిజెపి నేతలను సూటిగా ప్రశ్నించారు..? ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి భావస్వేచ్ఛ ఉంటుందని, ఆ స్వేచ్ఛ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి వినియోగించుకోవాలే తప్ప.. దాడుల చేయడం అనాగరికం అన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌పై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హోదాలో బండి సంజయ్‌కుమార్ ఇష్టం వచ్చిన రీతిలో ఆయన తల్లిదండ్రులను కించపర్చే విధంగా మాట్లాడడాన్ని ఖండిస్తూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బాధ వ్యక్తం చేస్తే.. దాడులు చేస్తారా..? ఇది రాజకీయ సంస్కృతా..? అని బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల బలగం.. బలం అతిపెద్దదేనని, అలాంటి దాడులకు తాము కూడా పాల్పడితే మీరు తట్టుకోగలరా..? అంటూ బండ శ్రీనివాస్ ప్రశ్నించారు. బిజెపి పార్టీ శ్రేణులు ఇలాంటి పద్ధతులు మానుకోవాలని బండ శ్రీనివాస్ హెచ్చరించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ, తక్కల్లపల్లి సత్యనారాయణరావు, వెంకటేష్, కొండల్‌రెడ్డిలు మాట్లాడుతూ నాయకులు ప్రశ్నించినప్పుడు సమాధానం చెప్పే రాజకీయ పరిపక్వత కలిగి ఉండాలని, దాడుల సంస్కృతి ఉండరాదని వారు అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ గుండాల ద్వారా దాడులను ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. క్రమశిక్షణ కలిగిన బిఆర్ఎస్ గులాబి సైన్యం ఇప్పటి వరకు దాడుల చరిత్ర తమ పార్టీలో లేదన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం అయితే తెలంగాణ చరిత్ర, తెలంగాణ ప్రజలు బిజెపి పార్టీ శ్రేణులను క్షమించరని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునిపట్ల తిరుపతిరెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్, మొలుగు పుర్షచందర్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## రాజకీయాలు వీధి స్థాయికి దిగజారడం దురదృష్టకరం

### -- సిపిఐ నేత మర్రి వెంకట స్వామి

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

రాజకీయాల్లో సిద్ధాంతపరమైన పోరాటాలు మృగ్యమై, వ్యక్తిగత దూషణలు పెరిగిపోవడం ప్రజాస్వామ్య విలువలకు చేటు అని సిపిఐ నాయకులు, న్యాయవాది మర్రి వెంకట స్వామి ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ... ఇటీవల కరీంనగర్ రాజకీయాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై తీవ్రంగా స్పందిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఒకరిపై ఒకరు చేసుకున్న వ్యక్తిగత విమర్శలను ఆయన తప్పుబట్టారు. డ్రగ్స్, తంబాకు వంటి అంశాలను ప్రస్తావిస్తూ శారీరక ఆకృతిపై మాట్లాడటం నాయకుల స్థాయికి తగదని, దీనివల్ల కార్యకర్తల్లో విద్వేషాలు రగులుతున్నాయని మండిపడ్డారు.



**-- పోలీసు వ్యవస్థ వైఫల్యం....**

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై పోలీసులు చూస్తుండగానే దాడులు జరగడం వ్యవస్థీకృత వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కార్యాలయానికి సమీపంలోనే కాల్పులు జరగడం, ప్రజాప్రతినిధులపై రాష్ట్రంలో దాడులు జరుగుతుంటే పోలీసులు నివారించలేకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. పోలీసులు తమ ప్రాథమిక విధులను విస్మరించి, సివిల్ సెటిల్‌మెంట్లు, అక్రమ సంపాదనపై దృష్టి పెట్టడం వల్లే నేరగాళ్లకు భయం లేకుండా పోయిందని ఆరోపించారు. గన్‌మెన్లు ఉన్న ఎమ్మెల్యేలకే రక్షణ లేకపోతే, సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాజకీయ కక్షల కోసం భౌతిక దాడులకు దిగడం నాగరిక సమాజానికి మంచిది కాదని హితవు పలికారు. కరీంనగర్ పోలీసులు తక్షణమే స్పందించి, పక్షపాత రహితంగా వ్యవహరిస్తూ నగరంలో శాంతిభద్రతలను కాపాడాలని మర్రి వెంకట స్వామి డిమాండ్ చేశారు.

## రైతు వేదికలో ఆధునిక వ్యవసాయం...
### పీఎం కుసుం పై అవగాహన

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా, స్థానిక రైతు వేదికలో రైతు వారము వ్యవసాయ క్షేత్రాలు – సౌర విద్యుత్ కేంద్రాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులను కేవలం అన్నదాతలుగానే కాకుండా విద్యుత్ ప్రదాతలుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా పీఎం కుసుం వ్యవసాయ క్షేత్రాల్లో సౌర విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా రైతులకు కలిగే ఆర్థిక లాభాలను, విద్యుత్ స్వయం సమృద్ధిని వివరించారు. సాగులో సాంకేతికతను జోడించాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ, పొలాల్లో డ్రోన్ల ద్వారా మందుల పిచికారీ చేసే విధానాన్ని, దానివల్ల సమయం, పెట్టుబడి ఆదా అయ్యే తీరును రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, నాణ్యమైన విద్యుత్ సరఫరాపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్, విద్యుత్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఆధునిక పద్ధతులను అవలంబించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.



## కోతుల బెడదకు నివారణకు మున్సిపల్ పాలకవర్గం కృషి

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలో తీవ్రంగా ఉన్న కోతుల బాధ తొలగించడానికి కృషి చేస్తున్నట్లు హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మున్సిపల్ ఆధ్వర్యంలో కోతులను పట్టే వారితో బోనులలో కోతులను పట్టించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కోతుల దాడిలో పలువురు గాయపడ్డారని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆంధ్ర నుండి కోతులను పట్టే వ్యక్తులను పిలిపించి పట్టణంలో గత నాలుగు రోజులుగా కోతులను పట్టిస్తూ భూపాలపల్లి అడవులకు పంపిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, సిబ్బంది ప్రతాప రాజు, సుధీర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## 102 ఏళ్ల వృద్ధురాలికి శస్త్రచికిత్స

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

వయస్సు అనేది కేవలం సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ..102 ఏళ్ల వృద్ధురాలికి అత్యంత సంక్లిష్టమైన నడుము ఎముక శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి,ఆమెకు పునర్జన్మ ప్రసాదించినట్లు యశోద హాస్పిటల్ వైద్యులు పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణుడు డా. వివేకానంద భీమిశెట్టి ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు...రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన ఒక 102 ఏళ్ల వృద్ధురాలు ప్రమాదవశాత్తు



పడిపోవడంతో ఆమె కుడి నడుము భాగంలో తీవ్ర గాయమైందన్నారు. పరీక్షి ఆమెకు ఇంటర్‌ట్రోకాంటెరిక్ ఫ్రాక్చర్ అయినట్లు గుర్తించారనీ తెలిపారు. ఈ వయస్సులో శస్త్రచికిత్స చేయడం అనేది అనస్థీషియా, ఇతర ఆరోగ్య సమస్యల దృష్ట్యా వైద్యులకు పెద్ద సవాలుగా మారిందన్నారు.వృద్ధుల్లో ఇలాంటి ఫ్రాక్చర్లు అయినప్పుడు వారు మంచానికే పరిమితమైతే ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అందుకే ఆమె వయస్సును పరిగణనలోకి తీసుకుని, అత్యాధునిక పద్ధతుల్లో అత్యంత జాగ్రత్తగా ఈ ఆపరేషన్ నిర్వహించామని పేర్కొన్నారు.వైద్యుల నైపుణ్యానికి నిదర్శనంగా, శస్త్రచికిత్స జరిగిన మరుసటి రోజే సదరు మహిళా రోగి సహాయంతో నడవగలిగారు.రెండు వారాల్లోనే ఆమె తన రోజువారీ పనులను స్వయంగా చేసుకునే స్థాయికి చేరుకున్నారు.ప్రస్తుతం శస్త్రచికిత్స ముగిసి మూడు నెలలు గడుస్తుండగా, ఆమె పూర్తి ఆరోగ్యంతో తన స్వగ్రామంలో స్వతంత్రంగా జీవిస్తున్నారనీ తెలిపారు.వృద్ధులలో ఎముకలు విరిగినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా,నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో త్వరితగతిన శస్త్రచికిత్స చేయించడం వల్ల వారు మళ్లీ సాధారణ జీవితాన్ని గడపవచ్చని ఈ కేసు నిరూపించిందన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### -- హుజూరాబాద్ ఆర్డీఓ రమేశ్ బాబు

**సైదాపూర్, ప్రభాత వార్త:**

రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం కుప్పలు సెంటర్లలో పేరుకు పోతున్నాయని, నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు అన్నారు. గురువారం మండలంలోని వెన్కేపల్లి, సైదాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం సెంటర్లను ఆర్డీఓ పరిశీలించి రైతులు కోతలు పూర్తి చేస్తూ తెచ్చిన వరి ధాన్యం కుప్పలుగా పేరుకుపోతున్న కొనుగోళ్లు సరిగా జరగకపోవడం బాధాకరం అని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సక్రమంగా ధాన్యం కొనుగోలు జరపాలని తెలియజేశారు. రైతులు రోజులు గడుపుతూ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని, మ్యాచర్ వచ్చిన సరైన విధంగా కొనుగోలు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. తదితర సమస్యలపై ఆర్డీఓ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే దుద్దనపల్లి గ్రామంలో గల మణికంఠ మోడ్రన్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. రైస్ మిల్లు యజమానికి పలు సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గాలి వాన బీభత్సం..తడిసి ముద్దైన ధాన్యం..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

అకాల వర్షం,ఈదురుగాలులతో తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారు.గురువారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీ గాలివానకు కొనుగోలు కేంద్రాలు,కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది.ఉరుములు,మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది.కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పోసిన ధాన్యం నీట మునిగింది.కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది.కోత దశలో ఉన్న వరి పంటలు నేలకొరిగాయి.గాలివానతో మామిడికాయలు నేలరాలాయి.ఈదురుగాలులు,అకాల వర్షానికి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రైతు సంక్షేమమే ఊపిరిగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

**కే.టీ.ఆర్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి**

**రైతుల పట్ల బీ.ఆర్.ఎస్ నేత కారుస్తున్నవి మొసలి కన్నీళ్లే**

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:
రైతు సంక్షేమమే ఊపిరిగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి అని ఆయన ధ్వజమెత్తారు. గురువారం హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై కే.టీ.ఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గత 10 సంవత్సరాల బీ.ఆర్.ఎస్ ఏలుబడిలో ఏనాడు రైతు సమస్యలను పట్టించుకోని కే.సీ.ఆర్, కే.టీ.ఆర్‌లు ఈరోజు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని, దీనిపై బురద జల్లడమే బీ.ఆర్.ఎస్ పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఏకకాలంలో దాదాపు 20,000 కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసి



కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే సరికొత్త చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు. అయితే కేవలం 12000 కోట్లు మాత్రమే రుణమాఫీ జరిగిందని కే.టీ.ఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, ఇది ఆయన నైజాన్ని తెలియజేస్తుందని మండిపడ్డారు. ఏ గ్రామానికి వెళ్లినా రుణమాఫీ జరిగిన తీరును రైతులు స్వ యంగా చెబు తారని స్పష్టం చేశారు. వరి వేసుకుంటే ఉరే అని గతంలో కే.సీ.ఆర్ మాట్లాడి రైతులను భయభ్రాంతులకు గురిచేశారని, పత్తి, సన్నవడ్ల సాగుపై అయోమయం సృష్టించి రైతాంగాన్ని ఆగం చేశారని ఆరోపించారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లు పండిస్తే 1740 కోట్ల రూపాయల బోనస్ చెల్లించి రైతులకు అండగా నిలిచిందని వివరించారు. ప్రభుత్వం ఎంతో నష్టాన్ని భరిస్తూ కూడా మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేస్తూ మద్దతు ధర అందిస్తోందని, ఎన్ని కుయుక్తులు పన్నినా రైతాంగం కాంగ్రెస్ వెంటే ఉంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భరోసా ఇచ్చారు. గురువారం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో రూ.39 లక్షల వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేసిన వైద్య పరికరాల ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందుతాయని తెలిపారు. ఆసుపత్రికి నిత్యం వచ్చే 1000 మంది ఓపీ రోగులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చూడాలని, వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలోని ఫార్మసీని తనిఖీ చేసిన ఆయన, మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలని అధికారులను



ఆదేశించారు. ఆసుపత్రిలో కొత్తగా సమకూర్చిన స్లిట్ ల్యాంప్, సిఆర్మ్ మిషన్, యూరాలజీ పరికరాలు, స్పిరో మీటర్, ఆడియోమీటర్, ఆల్ట్రాసౌండ్ మిషన్ వంటి పరికరాలను సమర్థవం తంగా వినియోగించాలని సూచిం చారు. దంత చికిత్స కోసం తెప్పించిన ఎండోమోటర్, మైక్రోమోటర్ హ్యాండ్ పీస్ వంటి పరికరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు ద్వారా త్వరలోనే ఈ పరికరాలను ప్రారంభించి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మోదీ సభలో లవకుశ ప్రదర్శనతో అలరించనున్న చిన్నారులు

**ఇటీవల హిందూ కుటుంబాల సమ్మేళనంలో**

**ఆకట్టుకున్న ప్రజ్ఞశ్రీ, సహస్ర**

జూలపల్లి,ప్రభాతవార్త:
ఇటీవల జూలపల్లి మండల కేంద్రంలో యోగా టీమ్ ఆధ్వర్యంలో జరిగిన హిందూ కుటుంబాల సమ్మేళనంలో లవకుశ ప్రదర్శనతో అందరినీ విశేషంగా ఆకట్టుకున్న అనంతుల ప్రజ్ఞ శ్రీ, వేముల సహస్ర లకు ఈనెల 10వ తారీఖున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో లవకుశ నాటకం ప్రదర్శించే అరుదైన అవకాశం దక్కింది. జూలపల్లిలోని హిందూ సమ్మేళనంలో చిన్నారుల ప్రదర్శనను తిలకించిన బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ నాగపురి రాజమోళి



గౌడ్ చక్కటి ప్రదర్శనను మోదీ సభలో చేయాల్సిందేనని సంకల్పించి ప్రత్యేక చొరవ చూపి ఈ చిన్నారులను మోదీజీ సభలో ప్రదర్శించేలా ఏర్పాట్లు చేశారు. ఇంతటి అరుదైన అవకాశం దక్కేలా ప్రత్యేక చొరవ చూపిన బిజెపి జిల్లా ఇన్చార్జి, బిజెపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ నాగపురి రాజమోళి గౌడ్ కి, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డికి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల సురేష్ రెడ్డికి, నల్ల మనోహర్ రెడ్డికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సంఘాల ఆర్థిక పురోభివృద్ధిలో జిల్లా సరికొత్త రికార్డు

పెద్దపల్లి, ప్రభాతవార్త:
మహిళా సంఘాల ఆర్థిక సాధికారతలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచింది. స్వశక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ కల్పించడంలో, రుణాల రికవరీలో చూపిన ప్రతిభకు గాను రాష్ట్రస్థాయి అవార్డును దక్కించుకుంది. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దనసరి సీతక్క ఈ అవార్డును అందజేశారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 454.66 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీని మహిళా సంఘాలకు అందించి కవరేజీలో జిల్లా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. రుణాల తిరిగి చెల్లింపులో కూడా కేవలం 0.85 శాతం ఎన్పీఏతో రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. గత ఆర్థిక సంవత్సరంలోనే స్త్రీనిధి మహిళా బ్యాంకు ద్వారా కూడా స్వశక్తి సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు




ఇప్పిం చడంలో మరియు రికవరీ చేయడంలో అగ్రభాగాన నిలిచి స్త్రీనిధి జనరల్ బాడీ సమావేశంలో కూడా అవార్డులను అందుకున్నట్లు అధికారులు వివరించారు. జిల్లాలోని సెర్ప్ సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేసి మహిళా సంఘాల ఆదాయ వృద్ధి మెరుగుపడటానికి తోడ్పడ్డారని అధికారులు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలపాలని సెర్ప్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. డీఆర్డీఓ కాళింద్రిణి, అదనపు డీఆర్డీఓ రవీందర్, డీపీఎం వెంకటరమణయ్య పాల్గొన్నారు.

## ఎడ్లబండికి ద్విచక్ర వాహనం ఢీకొని.. ఒకరు మృతి

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల శివారులోని జగ్గయ్యపల్లి వల్భాపూర్ గ్రామాల మధ్య గురువారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో వీణవంక వైపు నుండి జమ్మికుంట వైపు వస్తున్న దారిలో వల్భాపూర్ సమీపాన ఇదే గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్ రెడ్డి అనే రైతు తన వ్యవసాయ భావి నుండి ఎడ్లబండిని తీసుకొని వస్తుండగా, అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఎడ్లబండిని డీ కొట్టడంతో స్పాట్ లోనే మైసా సురేందర్ (45)మృతి చెందగా, వాహనంపై ఉన్న మరో ఇద్దరు మారపెల్లి దేవేందర్, ఆయన కుమారుడు శ్రీవాత్సవ్ ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో గ్రామస్థులు క్షతగాత్రులను హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు, క్షతగాత్రులను జమ్మికుంటకు చెందిన వారే కావడంతో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




## రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై సమగ్ర అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు సూచించిన ముఖ్యమైన అంశాలు సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత యూరియా వంటి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల సారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము సాగుపై దృష్టి సారించాలని కోరారు. దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. పెట్టుబడి తగ్గింపు అధిక దిగుబడి శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అనవసరపు ఖర్చులను తగ్గించుకోవచ్చని, తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ వి. రత్నాకర్, డాక్టర్ ఎన్. యామిని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాటకుల అనూష, మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, ఏఎంసీ చైర్మన్ కొమ్మ పోశాలు, కిసాన్ సెల్ అధ్యక్షులు కొమురయ్య, పిఎసిఎస్ సిఈఓ సురేష్, సొసైటీ కోఆర్డినేటర్ కరుణాకర్, ఏఈఓ డి. శ్రీవాణి స్థానిక రైతులు పాల్గొన్నారు. సదస్సు ముగింపులో రైతులు తమ సాగు సమస్యలపై శాస్త్రవేత్తలతో చర్చించి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## మంచిరామి గ్రామానికి కొత్త ఆర్టీసీ బస్సు సేవలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని మంచిరామి గ్రామం నుంచి కరీంనగర్‌కు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సేవలను గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తిరుపతి ఐపీఎస్ గురువారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ బస్టాండ్‌లో రిబ్బన్ కట్ చేసి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే దిశగా ఈ బస్సు సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇకపై సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చన్నారు. గ్రామస్తుల తరఫున ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, కరీంనగర్, హుజురాబాద్ ఆర్టీసీ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోధనేతర సిబ్బంది బదిలీలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ , ఆఫీస్ సబార్డినేట్ బదిలీలకు సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద గురువారం ఒక ప్రకటన తెలిపారు. 01.01.2026 నాటికి 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారు బదిలీలకు అర్హులు, 31.12.2025 నాటికి ఒకే చోట 4 సంవత్సరాల సర్వీస్ నిండిన వారు తప్పనిసరిగా బదిలీకి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన సిబ్బంది మే 08 నుండి 15 మే వరకు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో అప్లై చేసిన దరఖాస్తు కాపీతో పాటు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సంతకంతో కూడిన సర్వీస్ రిజిస్టర్ జిరాక్స్ కాపీ మే15 సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని, జిల్లాలోని అర్హులైన బోధనేతర సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వేములవాడ వార్త

# బీరప్ప దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట గ్రామంలో బీరప్ప గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు అనుగుణంగా గుడి నిర్మాణ పనులు ప్రారంభం కానుండగా, వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, బీరప్ప గుడి నిర్మాణం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తులకు ఆధ్యాత్మిక శాంతి చేకూర్చే కేంద్రంగా మారుతుందని తెలిపారు. భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గుడి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్థులు సంకల్పించారు. గ్రామ యువత ఈ గుడి నిర్మాణంలో సేవా కార్యక్రమాలు చేపట్టి సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. మహిళలు పూజా కార్యక్రమంలో భాగస్వామ్యమై సాంప్రదాయ పూజావిధానాలను నిర్వహించారు. గుడి నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రతీ సంవత్సరం జాతరను నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఈ గుడి గ్రామానికి



ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మంద కొమురయ్య, ఉపాధ్యక్షుడు గుంట పర్శారం, ప్రధాన కార్యదర్శి సూర మల్లేశం, సర్పంచ్ జంకే మధు, మరియు సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులకు వరంగా సోలార్ విద్యుత్

**ప్రభాతవార్త కోనరావుపేట:**



రైతులకు సోలార్ విద్యుత్ ఒక వరమని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. గురువారం రైతు వేదికలో సోలార్ విద్యుత్‌పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పీఎం కుసుమ్ కంపోనెంట్ పథకం ద్వారా "మోడల్ సోలార్ విలేజ్" కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాలలో ప్రతి వ్యవసాయ పంప్‌సెట్‌కు సోలార్ విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వ్యవసాయ పంప్‌సెట్ వినియోగంలో ఉన్న సమయంలో ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించవచ్చని, ఆ విద్యుత్‌ను డిస్కమ్ కొనుగోలు చేయడం ద్వారా రైతులకు సంవత్సరానికి సుమారు రూ.20 వేల వరకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. సబ్సిడీ ద్వారా సోలార్ ప్లాంట్లు అందజేస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యుత్ ఖర్చులనుతగ్గించుకోవడంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచ్ మస్కూరి కాశీరాం, సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నరసయ్య, మార్కెట్ డైరెక్టర్ మాంధాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి, సెస్ ఏఈ దివ్య, రైతులు, తదితరులు

# నేడు సెన్సెస్ అవగాహన రన్

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :**



జగిత్యాల జిల్లాలో జనగణన 2027పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ నెల 08వ తేదీ ఉదయం 6 గంటలకు మినీ స్టేడియం నుండి మున్సిపల్ పార్క్ వరకు "సెన్సస్ అవగాహన రన్" నిర్వహించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేయడం, సమగ్ర ప్రజాభాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మరియు సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని జిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు తమ సిబ్బందితో కలిసి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేయబడినట్లు పేర్కొన్నారు. అలాగే ఫీల్డ్ స్థాయి సిబ్బంది ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యువజన సేవల అధికారి అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జనగణన2027 విజయవంతం కావడానికి ప్రతి పౌరుడు సహకరించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

# గోడౌన్లకు భూములివ్వం

**-జాబితాపూర్ గ్రామసభ తీర్మానం**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ప్రైవేటు గోడౌన్ల నిర్మాణానికి ప్రభుత్వ భూముల కేటాయింపును నిరసిస్తూ గ్రామస్తులు గళమెత్తారు. సర్పంచ్ పోన్ శెట్టి మహేష్ అధ్యక్షతన గురువారం అత్యవసరంగా నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామంలో ఇప్పటికే ఎన్నో ఎకరాల విలువైన భూములు గోడౌన్ల పరమ య్యాయని, తద్వారా ఊరికి ఎలాంటి ఉపయోగం లేకపోగా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై గ్రామంలో ఒక్క గుంట భూమిని కూడా ప్రైవేటు గోడౌన్లకు కేటాయించే ప్రసక్తే లేదని గ్రామస్తులు స్పష్టం చేశారు. అయితే, ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించే ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు భూమి అవసరమైతే తాము పూర్తి సహకారం అందిస్తామని వారు వెల్లడించారు. తాము ప్రభుత్వ భూములను ఆక్రమించడం లేదని, కేవలం ఊరి భవిష్యత్తు కోసం, భావితరాల ప్రయోజనాల కోసమే భూములను కాపాడుకుంటున్నామని పాలకవర్గం స్పష్టం చేసింది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా అధికారులు గోడౌన్లకు అనుమతులు ఇవ్వరాదని, ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని గ్రామస్తులు భీష్మించుకు కూర్చున్నారు. ఈ గ్రామసభ తీర్మానం ప్రతులను త్వరలోనే ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**చందుర్తి / ప్రభాతవార్త**



చందుర్తి మండల కేంద్రంలో గల సాయిబాబా ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది, ఇదే గ్రామానికి చెందిన పుల్లూరి భూమయ్య ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేయడం జరుగుతుంది, ఆలయ 34వ వార్షికోత్సవ సందర్భంగా అర్చకులు జనార్ధన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి, భూమయ్య తనయుడు పుల్లూరి మల్లేశం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు, వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో గురువారం హోమం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు, సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి నాయకులు గోట్టే ప్రభాకర్, పులి సత్యం, ఆలయ కమిటీ అధ్యక్షుడు పొంచెట్టి తిరుపతి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, చిలక భూమేష్, డిష్ రవి, చిలక పెంటయ్య తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి**

**చందుర్తి / ప్రభాతవార్త:**



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు, చందుర్తి మండలంలో కొత్తపేట గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ చేలకల తిరుపతి గురువారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర ఇస్తున్నారన్నారు, ఈ కార్యక్రమంలో పర్శరాములు, పిట్టల స్వామి, గణేష్, దుబ్బాక గంగాధర్ ఐకెపి సిబ్బంది, రైతుల పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా ఖండపు ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన పెద్దపల్లి తండ్రికొడుకులు

**మౌంట్ కోసియాస్కోపై "డ్రగ్స్ వద్దు" అంటూ సందేశం**

**పర్వతారోహకులను అభినందించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రికొడుకులు పర్వతారోహణలో మరో అద్భుత ఘనత సాధించారు. జిల్లాకు చెందిన ప్రముఖ అంతర్జాతీయ పర్వతారోహకుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత లెంకల మహిపాల్ రెడ్డి తన కుమారుడు లెంకల వివేకానంద రెడ్డితో కలిసి ఆస్ట్రేలియా ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరమైన మౌంట్ కోసియాస్కో పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించారు. మే 2వ తేదీన ఈ సాహసయాత్రను పూర్తి చేసిన వీరు, పర్వత శిఖరంపై "డ్రగ్స్ వద్దు" అనే బ్యానర్ ను ఆవిష్కరించి యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అంతర్జాతీయ స్థాయి నుండి పిలుపునిచ్చారు. గతంలో కూడా వీరు రష్యాలోని యూరప్ ఖండపు ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్ బ్రస్ ను అధిరోహించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ ఘనత



సాధించిన తండ్రికొడుకులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి కీర్తి తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పర్వతారోహణ ద్వారా సామాజిక స్పృహ కల్పించడం పట్ల కలెక్టర్ వారిని ప్రశంసించారు. ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలి

**రామగిరి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ**

**సందర్భంగా డిసిపి రాంరెడ్డి**

రామగిరి ప్రభాతవార్త:



అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని పెద్దపల్లి డిసిపి భూక్య రాంరెడ్డి అన్నారు. గురువారం రామగిరి పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది వివరాలతో పాటు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలకు సంబంధించి కేసులు నమోదు, గోడవలపై ఆరా తీశారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికిసూచించారు. స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును, రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆన్ లైన్ చేస్తున్నారా అని సిబ్బంది నీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారు లకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్, రామగిరి ఎస్సైలు తాడవేని శ్రీనివాస్, దివ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక ఎరువుల వినియోగంతో పెట్టుబడి భారం

**మంథని ఏడీఏ ఎన్.అంజని**

**లాభదాయకమైన పంటల సాగుపై రైతులకు అవగాహన**

ముత్తారం, ప్రభాతవార్త:

అధిక ఎరువుల వినియోగంతో పెట్టుబడి భారం పెరుగుతుందని మంథని సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) ఎన్.అంజని హెచ్చరించారు. గురువారం ముత్తారం మండలం మైదంబండ గ్రామ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎన్.అంజని మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులపై ఆధారపడటం తగ్గించి, సేంద్రియ పద్ధతుల్లో నేల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. పంట మార్పిడి పద్ధతిని అవలంబించడం ద్వారా భూమిలో పోషకాలను పెంచుకోవచ్చని, తద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని వివరించారు. ముఖ్యంగా 2026 వాన కాలం సీజన్‌లో సాగు చేయాల్సిన సన్న రకాల వరి సాగుపై రైతులకు దిశానిర్దేశం చేశారు. ఉద్యాన వన పంటలైన కూరగాయలు, పండ్లతోటల సాగులో



మెళకువలను అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల అనుభవాలను, ఆ పంట ద్వారా వచ్చే ఆదాయ వనరులను రైతులకు వివరించి అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని వ్యాపార దృక్పథంతో కాకుండా లాభదాయకమైన వృత్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె.అనూష, ఏఈఓ జి.హారిక, హెచ్.ఈ.ఓ రాజశేఖర్, ఆయిల్ ఫామ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అజయ్, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు విలీనంపై ప్రభుత్వం పునరాలోచించాలి

**ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్**

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డును విద్యాశాఖలో విలీనం చేసే అంశంపై ప్రభుత్వం ఒక్కసారి పునరాలోచన చేయాలని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్ ఒక ప్రకటనలో కోరారు. ప్రత్యేకంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ బోర్డును విలీనం చేయడం వల్ల విద్యార్థులపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక బోర్డు ఉండటం వల్లనే జాతీయ స్థాయి పరీక్షల్లో తెలుగు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిసు_న్నారన్నారు. ఈ మార్పుల వల్ల అటు విద్యార్థులు, ఇటు ఇంటర్ వ్యవస్థ లో పని చేస్తున్న అధ్యాపకులు, ప్రిన్సిపాల్లు, సిబ్బంది ఇబ్బందులకు గురవుతారన్నారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియకు షెడ్యూల్ ప్రకటించిన బోర్డు వెంటనే దానిని రద్దు చేయడం తగదన్నారు. పాఠశాలల్లో కళాశాలలను విలీనం చేయడం వల్ల అనేక రకాల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని విలీనం పై మరోసారి మేధావులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథని మండలం కన్నాల ఉన్నత పాఠశాల లో 2007-2008 విద్య సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంకు గ్రామ స ర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొని పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.

## భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-ఎక్లాస్ పూర్ సర్పంచ్ రజిత**

మంథని రూరల్ ప్రభాతవార్త:



పదవ తరగతిలో ఉత్తమ రేకులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఎక్లాస్పూర్ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ అన్నారు. గురువారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. 202526 విద్యాసంవత్సరం పదవ తరగతిలో ఈ పాఠశాల నుండి 31 మంది పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణులు కావటం అభినందనీయం అన్నారు. వీరిలో 500 మార్క్ లు దాటిన 4గురు విద్యార్థినులు పుల్లె సాగరిక 553,నాగుల అంజనీశ్రీ 552,గొర్రె మనోజ్ఞ 527,పర్శవేనా అక్షిత 513 లను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల కృషిని సర్పంచ్ కొనియాడారు. భవిష్యత్ చదువులలో ఇదే స్ఫూర్తి కొన సాగించాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జ్యోతి, సహోపాధ్యాయులు సంతోష్ కుమార్,సుచిత్ర, మంజుల, ముల్కల రాజశేఖర్ తో పాటు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ , రాధిక దంపతుల గురువారం వివాహ వార్షికోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి దాంపత్య జీవితం ఆనందమయం గా, ఆయురారోగ్యాలతో మరియు మరెన్నో విజయాలతో చిరకాలం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

# మంథని వార్త



## జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కుమార్ సలిగంటికి డాక్టరేట్

రామగిరి ప్రభాతవార్త:



జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథనిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి) గా పనిచేస్తున్న కుమార్ సలిగంటికి ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి డాక్టరేట్ (పీహెచ్‌డీ) లభించింది. యూనివర్సిటీ అధికారులు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఓయూ ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్లు డాక్టర్ పి.వి. ప్రసాద్ మరియు డాక్టర్ ఇ. విద్యాసాగర్ పర్యవేక్షణలో కుమార్ సలిగంటి తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన"పవర్ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ఇన్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ విత్ యూనిఫైడ్ పవర్ క్వాలిటీ కండిషనర్ అండ్ సోలార్ పివీ ఇంటిగ్రేషన్ " అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పీహెచ్.డి పట్టా పొందారు. మే 2, 2026 న జరిగిన వైవావోస్‌లో కుమార్ సలిగంటి తన పరిశోధనను సమర్థవంతంగా సమర్థించుకున్నారు. ఈ పరిశోధన ప్రస్తుత సమాజంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. అదే సమయంలో సోలార్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వాడకం కూడా పెరుగుతోంది. అయితే వోల్టేజ్ హెచ్చుతగ్గులు, హార్మోనిక్స్ వంటి పవర్ క్వాలిటీ సమస్యల వల్ల గృహోపకరణాలు, పరిశ్రమల యంత్రాలు దెబ్బతింటున్నాయి. దీన్ని అధిగమించడానికి యూనిఫైడ్ పవర్ క్వాలిటీ కండిషనర్ మరియు సోలార్ పివి వ్యవస్థలను సమగ్రంగా వాడటం అవసరం. ఈ పరిశోధన భవిష్యత్ తరాలకు నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు, సౌరశక్తిని గ్రిడ్‌లోకి సమర్థవంతంగా అనుసంధానించడానికి దోహదపడుతుంది. దీని వల్ల విద్యుత్ నష్టాలు తగ్గి, కర్బన ఉద్గారాలు తగ్గుతాయి మరియు స్థిరమైన ఇంధన భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఇతర ప్రొఫెసర్లు, సహచర పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ కుమార్ సలిగంటికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన ఇలాంటి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షి ంచారు.

## జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర మంథనిలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ప్రవేశాల కోసం అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న విశాలమైన మైదానం, ఆధునిక సౌకర్యాలతో కూడిన లాబొరేటరీలు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం గురించి విద్యార్థులకు వివరించారు. జిల్లా స్థాయిలోనే కాకుండా పాఠశాల స్థాయిలో కూడా విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర మంథని ప్రత్యేక గుర్తింపు పొందిందని ప్రిన్సిపాల్ తెలిపారు. అత్యంత నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన జరుగుతుండటంతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర మంథనిలో ప్రవేశాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాషా, స్మిత, స్వర్ణలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ మహాసభలను విజయవంతం చేయాలి

**భూపాలపల్లిలో జూన్ 7న 29వ ద్వైవార్షిక మహాసభలు**

**సింగరేణి సమస్యలపై కీలక తీర్మానాలు**

**యాదగిరి సత్తయ్య**



గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్-బీఎంఎస్ 29వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని సంఘం అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. గోదావరిఖని రామగుండం ఏరియా-1లోని బీఎంఎస్ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 7న భూపాలపల్లిలో జరగనున్న మహాసభల్లో సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ, రాష్ట్ర-దేశ ప్రగతి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి పలు కీలక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థకు వివిధ విద్యుత్ సంస్థల నుంచి రావలసిన బొగ్గు బకాయిలు సుమారు రూ.51,149 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల విద్యుత్ సంస్థలతో పాటు ఎన్‌టీపీసీ తదితర సంస్థలు బకాయిలను తక్షణమే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్సులపై ఆదాయ పన్ను రీయింబర్స్‌మెంట్‌ను సింగరేణిలో కూడా అమలు చేయాలని మహాసభల్లో తీర్మానించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్మికుడికి సొంత ఇంటి కల సాకారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో అమల్లో ఉన్న కార్పొరేట్ మెడికల్ బోర్డును యథావిధిగా కొనసాగించాలని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల మార్పిడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా తరహాలో హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని, ఇందుకోసం పోరాట కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏరియా కార్యదర్శి సాయవేణి సతీష్, ఏరియా ట్రెజరర్ గంగిశెట్టి నరసింహులు, మేడ రామ్మూర్తి, బోడకుంట రాజేశం, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, పెంచాల వెంకటస్వామి, వేల్పుల లక్ష్మణ్, తుమ్మ గట్టయ్య, పుప్పాల నాగేంద్రప్రసాద్, బొజ్జపల్లి నాగరాజు, మేడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# అకాల వర్షం.. తడిసిన ధాన్యం

**⊙ఈదురుగాళ్లు..గాలి బీభత్సం**

**⊙తడిసిన వరి ధాన్యం, మొక్కజొన్న**

**⊙మొక్కజొన్న కొనుగోలు చేయాలని రైతులు ధర్నా**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈదురు గాలులు , అకాల వర్షంతో వరి ధాన్యం, మొక్కజొన్న తడిసి ముద్ద కాగా మామిడి కాయలు ,నువ్వు పంట నేల రాలడంతో రైతులు లబోదిబో అంటున్నారు. గాలి బీభత్సం,అకాల వర్షం గురువారం సాయంత్రం అకస్మాత్తుగా రావడంతో భీమారం బుగ్గారం మండలాలు విద్యుత్ స్తంభాలు విరిగిపడగా మెట్పల్లి లో హోర్డింగులు గాలిబీ బస్తానికి విరిగి నేలపై పడ్డాయి. ఎలాంటి ప్రమాదం, ప్రాణం నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. బీర్పూర్ ఇబ్రహీంపట్నం మెట్పల్లి రూరల్ జగ్గాసాగర్



ప్రాంతాలలో అధిక వర్షానికి వరి ధాన్యం వరదలలో కొట్టుకుపోయింది. గాలి బీభత్సం అకాల వర్షం కారణంగా జిల్లాలోని అనేక ప్రాంతాలలో వరి ధాన్యం మొక్కజొన్న తడిసి ముద్ద కాగా మామిడి కాయలు నువ్వు పంట నేలరాలాయి. తడిసిన ధాన్యం ,మొక్కజొన్న పంటను భేషరతుగా కొనుగోలు చేయాలని జగిత్యాలలో రైతులు నిజాంబాద్ రోడ్డు లోని బీటు చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. పట్టణ సీఐ వేణుగోపాల్ ఎస్సై సధాకర్ ధర్నా ప్రాంతానికి చేరుకొని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేపిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. అకాల వర్షం ఈదురు గాలులు గాలి బీభత్సంతో గంట పైననే రోడ్డుపైన ప్రయాణికులు వెళ్లడానికి సాధ్యపడలేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అకాల వర్షంతో ధాన్యం కేంద్రాలలో వారి ధాన్యం తడిసిన విషయం తెలియడంతో అకస్మాత్తుగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మండలంలోని తక్కలపల్లి పోలాస కల్లెడ గ్రామాలలోని వారి ధాన్యం కేంద్రాలలోని ధాన్యం వర్షానికి తడవడంతో ధాన్యాన్ని పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు. తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని తెలపడంతో పాటు ధాన్యం కేంద్రాల నిర్వహాలు 24 గంటలు అందుబాటులో ఉండాలని వెను వెంటనే ధాన్యం తూకం వేసి లారీలలో రైస్ మిల్లు లకు తరలించాలని ఆదేశించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**పౌర సరఫరాల శాఖ రాష్ట్ర కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

యాసంగి ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం చోటు చేసుకోకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లాలో పర్యటించిన ఆయన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌తో కలిసి పూడూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడిన కమిషనర్ ధాన్యం విక్రయంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తూకాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలని, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం సేకరణ అనంతరం వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా రవాణా ఏర్పాట్లు సమర్థంగా ఉండాలని పేర్కొన్నారు. మిల్ ట్యాగింగ్ ప్రక్రియ ఆలస్యం కాకుండా వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు కొనుగోలు విధానం, తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత, పౌర సరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్ నరేష్, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాలలో రూ.662 కోట్ల ధాన్యం గల్లంతు గుట్టు రట్టు

**మెట్‌పల్లి డివిజన్ ప్రభాతవార్త:**రైతన్న చెమటోడ్చి పండించిన ధాన్యం.. ప్రభుత్వ నిరక్ష్యంతో గాలిలో కలిసిపోయిందా? జగిత్యాల జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవహారం భారీ స్కాండల్‌గా మారుతోంది. మూడేళ్ల వ్యవధిలో రూ.662.74 కోట్ల విలువైన బియ్యం ప్రభుత్వానికి చేరకపోవడం సంచలనానికి దారితీసింది. ఆర్‌టీఐతో బయటపడిన నిజాలు2022 నుంచి 2025 వరకు సీఎంఆర్ బకాయిల వివరాలు ఆర్‌టీఐ ద్వారా వెలుగులోకి రావడంతో మిల్లర్ల వ్యవహారం బహిర్గతమైంది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బాధ్యత ఉన్న మిల్లర్లు భారీగా బకాయిలు పెట్టినట్లు తేలింది. నిబంధనలు ఎక్కడ..? అమలు ఎక్కడ..?ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లర్లు ధాన్యాన్ని మిల్లింగ్ చేసి నిర్దిష్ట శాతం బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వాలి. కానీ జిల్లాలో అనేక మిల్లర్లు ఈ నిబంధనలను పాటించకపోవడం స్పష్టమైంది. మార్కెట్‌లోకి ప్రభుత్వ బియ్యం..?కొంతమంది మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించారని, మరికొందరు ధాన్యాన్నే అమ్ముకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది నమ్మకద్రోహమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అధికారుల నిరక్ష్యమా..?ప్రతి సీజన్‌లో తనిఖీలు చేయాల్సిన పౌర సరఫరాల శాఖ అధికారులు తమ బాధ్యతలను విస్మరించారని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంత భారీ స్థాయిలో బకాయిలు పేరుకుపోయినా చర్యలు లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. చట్టపరమైన చర్యలు తప్పవా..?న్యాయ నిపుణుల ప్రకారం, ఈ వ్యవహారం క్రిమినల్ నేరంగా పరిగణించవచ్చు. మోనం వెనుక మర్మం..?జిల్లా యంత్రాంగం ఇప్పటివరకు మోనం వహించడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా? లేక అధికారుల పరోక్ష సహకారం ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ధర్మపురి వార్త



## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త:



వైశాఖమాసం, బహుళపక్షం, గురువారం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయంలో భక్తుల రద్దీ కనిపించింది. ధర్మపురికి చెందిన భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాలయాలను దర్శించుకుని, పూజల్లో పాల్గొన్నారు. భక్తుల సంఖ్య పెరగడంతో క్యూలైన్ లో భక్తులు బారులు తీరారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల సందడి కనిపించింది.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న జగిత్యాల డిఎస్పీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఇటీవల ఆయన నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించగా మొదటిసారి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రాన్ని డీఎస్పీకి అందించారు. అలాగే దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ స్వామి వారి చిత్రపటంతో పాటు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## విద్యుత్‌పై రైతులకు అవగాహన సదస్సు

పెగడపల్లి, ప్రభాతవార్త:

విద్యుత్ పై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు పెగడపల్లి రైతు వేదికలో నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో ఏఈ మధు మాట్లాడుతూ పీఎం కుసుం, పీఎం సూర్య గర్ పథకాల ప్రాధాన్యతను వివరించారు. సౌర విద్యుత్ వినియోగం, వ్యవసాయ రంగంలో దాని ప్రయోజనాలపై ప్రాక్టికల్‌గా వివరించారు. రైతులు ఈ పథకాల ద్వారా సౌర విద్యుత్‌ను వినియోగించి విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, సర్పంచులు ఒరుగుల అరుణ శ్రీనివాస్, సంది రాజమణి మల్లా రెడ్డి, సబ్ ఇంజనీర్లు సంజయ్, అజయ్ , లైన్ ఇన్‌స్పెక్టర్ బాలు , విద్యుత్ శాఖ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్.. బిజెపి కుమ్మక్కు

## బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

కాంగ్రెస్ బిజెపి కుమ్ముక్కు రాజకీయ చేస్తూ బిఆర్ఎస్ నాయకుల పై దాడులు చేస్తున్నారని మాజీ మంత్రి బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి మండిపడ్డాడుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డిమాజీ జెడ్పీ ఛైర్పర్సన్ దావా వసంత,మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, వైస్ చైర్మన్ హరిచరన్ రావు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డితో బడి సంజయ్కి అంతర్గతంగా ఒప్పందాలు వారికే తెలియాలి..కాందిశీకుల వివరాలు అవసరమైనప్పుడు బయట పెడతా అంటే బండి సంజయ్ ఎందుకు ఉలిక్కిపడుతున్నావ్ అన్నారుకాందిశీకులు అంటే..దొంగతనం బయట పెట్టినట్లు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు అన్నారు బండి సంజయ్ మాటలు మానవత్వం ఉన్న మనిషి ఎవరు మాట్లాడని భాష మాట్లాడారు అన్నారు బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు విమర్శలు సభ్య సమాజం అంగీకరించేలా ఉండాలి.గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసులో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి సభ్య సమాజానికి సిగ్గు చేటు అన్నారు కరీంనగర్ దొంగతనం జరిగి ఐదు రోజులు గడుస్తున్నాయి.. దొంగలను పట్టుకోలేకపోయారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా అన్నారు ఆటవిక పాలన కొనసాగుతోంది.. కుమ్మక్కు రాజకీయాలతో గన్ కల్చర్ ప్రోత్సహిస్తున్నారు.రాష్ట్ర హోం శాఖ మంత్రి రేవంత్ రెడ్డికేంద్రంలో హోమ్ శాఖా సహాయ మంత్రి కుమ్మకు అయి వారి వైఫల్యాలను ఎండగడితే కౌశిక్ రెడ్డి పై దాడి, హత్య ప్రయత్నం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.న్యాయ పరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.. ప్రతి విమర్శలు చేసే అవకాశం ఉండగా భౌతిక దాడులతో కరీంనగర్ లో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారు.మోడీ నేర్పిన పాఠాలు



ఇవేనా..అని నిలదీశారు.దాడి చేసిన వారిని ప్రోత్సహిస్తున్న కేంద్ర హోమ్ శాఖ సహా మంత్రి బండి సంజయ్ను ఏ 1 గా చేర్చి విచారణ చేపట్టాలి.హింస తో బీ ఆర్ ఎస్ పార్టీ నీ అణచివేయలని చూస్తే మీతో కాదు..ఎవరితో కాదు..అని హెచ్చరించారు.బీ ఆర్ ఎస్ పార్టీ నీ ఎదిరించడం కాంగ్రెస్ కు సాధ్యం కావడం లేదు..రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారు.దేశంలో టెర్రరిజాన్ని అంతమొందిచామని గొప్పలు చెబుతున్న బీజేపీ కరీంనగర్ లో ప్రోత్సహిస్తోంది..సీ ఎం రేవంత్ రెడ్డి ముందుగాబండి సంజయ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి అని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. మాజీ జెడ్పి ఛైర్మన్ దావ వసంత మాట్లాడుతూ బిజెపి నాయకులు టిఆర్ఎస్ నాయకులు పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నవని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాన్వాయ్ పై దాడి చేయడం ఎమ్మెల్యే గంగుల కమలాపూర్ క్యాంప్ ఆఫీస్ పై దాడి సిగ్గుచేటని రాష్ట్రంలో గుండాయిజం అరాచక పాల్గొన నడుస్తుందని ఇది సమాజాసం కాదా అని ప్రజలు అన్ని గమనిస్తున్నారని దాడులు చేయడం అత్యారాజకీయం బిజెపి పార్టీకి సొంతమని ఇలాంటి సంఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు రమేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# వర్షం కురిస్తే రోడ్డు నీటిమయం

### -చెరువును తలపిస్తున్న గద్దలపల్లి గ్రామ రోడ్డు

### -ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మంథని మండలంలోని గద్దలపల్లి గ్రామంలో ప్రధాన రోడ్డు వర్షం కురిస్తే నీటిమయంగా మరి చెరువును తలపించేలా మారింది. ఇటీవల కురిసిన అకాల వర్షానికి గ్రామంలోని రోడ్డు మొత్తం నీటితో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో నిర్మించిన సైడ్ డ్రైనేజీలు సక్రమంగా పనిచేయకపోవడంతో వర్షపు నీరు రోడ్లపైకి చేరి నిల్వ ఉండిపోతోంది.రోడ్డు మీద నీరు నిల్వ ఉండటంతో గ్రామ ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే ఈ పరిస్థితి ఉంటే రానున్న వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశముందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత కొంతకాలం క్రితం సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టినా, వర్షపు నీరు సరిగా వెళ్లకుండా మళ్లీ రోడ్లపైనే చేరుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజాధనంతో నిర్మించిన డ్రైనేజీలు ప్రయోజనం లేకుండా పోతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్లపై నీరు నిల్వ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# చెరువుకు గండి.. గ్రామస్థుల ఆందోళన

**ఎద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మండలంలోని పెద్ద కల్వల శివారులో గల భోజన చెరువుకు గుర్తు తెలియని వ్యక్తులు గండి కొట్టడం కలకలం రేపింది. ఇటుక బట్టీల మట్టి తరలింపు కోసమే నీటిని బయటకు వదులుతున్నారని గ్రహించిన గ్రామస్థులు, రైతులు వెంటనే అడ్డుకున్నారు. సాగు నీటిని వృథా చేయడం వల్ల పంటలకు ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌పై మరోదాడి

### చేదించిన పోలీసులు.. అంత హైటెన్షన్..

### కార్యాలయంపై రాళ్ల రువ్వడం..

### ఎమ్మెల్యే దిష్టిబోమ్మ దగ్ధం.. హోరెత్తిన నినాదాలు...



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో హత్యలు ఉండవని, అన్ని ఆత్మహత్యలే ఉంటాయని, అనేక రాజకీయ పార్టీల నేతలు సమావేశల్లో నీతులు వల్లిస్తుంటారు. రాజకీయం అన్నాక అధికార, ప్రతిపక్షపార్టీల నాయకుల మధ్య ప్రజాసమస్యలపై దాన్ని పరిష్కారం కోసం.. అరోపణలు, ప్రత్యారోపణలు నైతికతకు లోబడి ఉంటాయి. అలాంటిది కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉదయం మాజీ మంత్రి, కరీంనగర్

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు ఆఫీస్‌పై హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసాడంటూ బిజెపి పార్టీ శ్రేణులు అక్కడ మెరుపుదాడులు చేసి వాహానాలు, ఫర్నీచర్ ధ్వంసం చేసి, భయానక పరిస్థితులు కల్పించారు. దీంతో జిల్లా పోలీస్ యాంత్రాంగం కరీంనగర్‌లో ఉద్రిక్తత పరిస్థితులను తగ్గించేందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని గట్టి పోలీస్ భద్రత ఏర్పాట్ల మధ్య హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి తరలించారు. అప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలో ముందచూపుతో ఉన్న హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ముందస్తుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వీణవంక మండల కేంద్రంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసారు. హుజురాబాద్ చేరుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలోని ద్వితీయ శ్రేణి నేతలు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారన్న సమాచారం.. బయట సమాజిక మాద్యమాల ద్వారా వ్యాపించాయి. క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నేతలు కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వాహానాలను ధ్వంసం చేసిన తీరుతెన్నులపై హుజురాబాద్‌లోని క్యాంపు కార్యాలయం సమావేశ మందిరంలో అరగంట పాటు విలేకరుల సమావేశం జరుగుతున్న సమయంలోనే జిల్లా అడిషనల్ డిసిపి వెంకటరమణ, హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి, సిఐలు ముందస్తుగా గట్టి భద్రత ఏర్పాట్లు చేసారు. పోలీసులు ఊహించినట్లుగానే 20 మందికి పైగా భారతీయ జనతా పార్టీకి చెందిన నేతలు జెండాలు పట్టుకుని నినాదాలు చేసుకంటూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఉన్న బార్‌కేడ్‌లను జరుపుకుని ముందుకు వచ్చేందుకు ప్రయత్నించగా పోలీస్ అధికారులు నివారించారు. అప్పటికి వినకపోవడంతో స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు వచ్చిన వారిపై లాఠీ చార్జ్ చేయడంతో చెట్టుకోకరు.. పుట్టకోకరుగా అక్కడి నుండి పరుగులు తీసారు. అంతకుముందు క్యాంపు కార్యాలయానికి ముందు కొద్ది దూరంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబోమ్మను బిజెపి శ్రేణులు దగ్ధం చేసారు. కొందరు బిజెపి నేతలు క్యాంపు కార్యాలయంపై రాళ్ల రువ్వడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఒకరిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ శేణులు క్యాంపు కార్యాలయంల పెద్ద సంఖ్యలో ఉండడంతో పోలీసులు చాకచక్యంతో వచ్చినవారిని ముందకు తరుముకుంటూ వెళ్లిపోయారు. దీనితో హుజురాబాద్‌లో పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ సంఘటనలతో హుజురాబాద్ నియోజకవర్గం కేంద్రంలో బిఆర్ఎస్, బిజెపసి పార్టీ శ్రేణుల మధ్య హైటెన్షన్ వాతవారణం నెలకింది.

### డేఘా కండ్లతో... హుజురా బాద్‌పై పోలీసుల నిఘా..

గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇటు హుజురాబోద్ నియోజకవర్గ కేంద్రంలో క్యాంపు కార్యాలయాలపై దాడులు జరగడంతో ఒక్కసారిగా హుజురాబాద్ నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీనితో ఎసిపి వాసంశెట్టి హాధవి ఆధ్వర్యంలో సిఐలు కర్ణాకర్; రామకృష్ణ గౌడ్, పులి వెంకట్, రాధకృష్ణల ఆధ్వ ర్యంలో నియోజకవర్గంలో ఎక్కడె లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీ సులు హుజురాబాద్‌పై డేఘా కండ్లతో నిఘా ఏర్పాటు చేసారు. రాజకీయ పారత్టల నుండి గొడ వలు సృష్టంచే కొంతమందిని ముం దస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఒక్కసారిగా కరీంనగర్ - హుజురాబాద్ పట్టణాలలో రాజకీయాలు వేడెక్కిపోవడంతో ప్రజలు భయం భయంతో గడిపే సమయం రావడం. అందరిని అలో చనలో ముంచెత్తింది. ఈ పరిణా మాలు పోలీస్ యంత్రాంగానికి అగ్నిపరీక్షగా మారాయి.






## ధాన్యం కొనుగోలు చేసేదేప్పుడు!

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలో పేరుకుపోయిన వరి ధాన్యం కొనుగోల్ల ఆలస్యంపై అధికారుల అలసత్వం కొట్టచ్చినట్లు కనబడుతుందని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ మండిపడ్డారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి దాదాపు 15 నుండి 20 రోజులు గడిచినా ఇప్పటికీ రైతుల వడ్లకు తూకం ఆలస్యం వెనుక కారణాలేమిటో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తూకం జాప్యముతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలుగా ఉన్న వడ్ల రాశులు అకాల వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హరీష్ హెచ్చరించారు

## ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ మార్కెట్ కమిటీ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం రాశులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ తనిఖీలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పంట మార్పిడి తో అధిక దిగుబడులు

దమ్మన్నపేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

గంభీరావుపేట, ప్రభాతవార్త



:భూసార పరీక్ష ద్వారా పప్పు జాతి పంటలతో పంట మార్పిడి, పచ్చిరొట్ట ఎరువుల సాగు ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చునని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ మాధవి, డాక్టర్ కే. ప్రీతిక రెడ్డి లు రైతులకు సూచించారు. గురువారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్షలు తోపాటు ప్రతి రైతు సాగు నీటి పరీక్ష లు చేసుకోవాలన్నారు. మట్టి నమూనా ఎలా తీసుకోవాలో వివరించారు. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ, బావి తరాలకు సారవంతమైన నేలలను అందించాలని సూచించారు. సన్న రకాల వడ్లు వాటి సాగు విధానాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి, పొన్నాల మహేష్, ఉప సర్పంచ్, హమీద్, సెస్ ఏ ఈ ఆనంద్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఏవోలు సాయితేజ, సందీప్, ప్రవీణ్, ముకుంద కుమార్, అజయ్ లతోపాటు రైతులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆదిత్య, జెన్నీ లు పాల్గొన్నారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు సిరిసిల్ల జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో జిల్లా అధ్యక్షలు రెడ్డబోయిన గోపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరై మాట్లాడుతూ ఈ సందర్భంగా 3వ సారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన తరువాత హైదరాబాద్ తొలిసారి రాబోతున్నా నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రతి బీజేపీ కార్యకర్త స్వచ్ఛందంగా తరలిరావాలిని పిలుపునిచ్చారు . జిల్లా నుండి వేల సంఖ్యలో జన సమీకరణ చేద్దాం... వేలాది సంఖ్యలో ప్రజలను పరేడ్ మైదానానికి తరలిద్దాం అన్నారు . ప్రతి ఒక్కరూ మోదీ సభకు ఆహ్వానిస్తూ మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు . రవాణా, భోజన సౌకర్యాలు కల్పించాలన్నారు . మోదీ సభ సక్సెస్ తో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయం తథ్యమనే సంకేతాలు పంపాలన్నారు . ఈనెల 12న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రకు సైతం జిల్లా నుండి భారీ ఎత్తున హిందువులంతా హాజరయ్యేలా చూడాలని కోరారు

## బీజేపీ గుండాల దాడి సరి కాదు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బండి సంజయ్ అనుచరులు చేసిన దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధుల క్యాంపు కార్యాలయాలపైనే బీజేపీ గూండాలు దాడులకు తెగ బడటం రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని చెప్పడానికి నిదర్శనమన్నారు. రాజకీయాల్లో మాటకు మాటతో సమాధానం చెప్పాలి గానీ, దాడులు చేసి విధ్వంసానికి పాల్పడటం బీజేపీ అసలు స్వభావాన్ని బయటపెడుతోందని విమర్శించారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతిని ధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే ఇలాంటి అరాచకాలు జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన వారే మౌనంగా ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో విధ్వంసం సృష్టించడం, కారు అద్దాలు పగు లగొట్టడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూపిస్తోందన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడి ఒక వ్యక్తి పై దాడి మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్యంపై దాడి అని సిద్ధం వేణు పేర్కొన్నారు. చట్టాన్ని కాపాడాల్సి న వారే మౌనంగా ఉండ టం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అవసరమైతే ప్రజలే వీధుల్లోకి వచ్చి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు

## గాలి వాన బీభత్సం..తడిసి ముద్దైన ధాన్యం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

.అకాల వర్షం, ఈదురుగాలులతో తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారు. గురువారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీ గాలివానకు కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పోసిన ధాన్యం నీట మునిగింది. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. కోత దశలో ఉన్న వరి పంటలు నేలకొరిగాయి. గాలివానతో మామిడికాయలు నేలరాలాయి. ఈదురుగాలులు, అకాల వర్షానికి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## సామాజిక ,ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణ మే జన సమితి లక్ష్యం

సూర్యాపేట, మే 7 (ప్రభాత వార్త)



: పోరాటాలతో, త్యాగాల తో సాదించు కున్న తెలంగాణ ప్రజలందరి సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణమే తెలంగాణ జన సమితి లక్ష్యమనీ తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు, కుంచం చంద్ర క్రా త, ధరావత్తు వీరేశ నాయక్, కార్యదర్శి సుధాకర్ గౌడ్ అన్నారు. మే 12న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ జన సమితి రాష్ట్ర 4వ ప్లీనరీ ని విజయవంతం చేయాలని కోరుతూ లీగల్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు చౌరస్తా లో పోస్టర్ విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడారు. ఈ ప్లినరిలో నిర్ధిష్టమైన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చలి కురిసి గోపి, జవ్వాది సతీష్, మంగునాయక్ ,పి. గోపి లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## గౌరవప్రదమైన జీవితానికి ఇందిరమ్మ ఇల్లు నిదర్శనం

సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

చౌటుప్పల్, మే 7 ప్రభాతవార్త



పేదలకు సొంతింటి కలను నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో 19వ వార్డులో అన్నమోని పాండు సుశీల కు మంజూరు అయి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లులను గురువారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీలోని ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా అన్నమోని పాండు సుశీల ల కుమారుడు శివాజీ, చైర్ పర్సన్ దంపతులను సన్మానానికి బదులుగా పేద విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు, అందజేయగలరని చైర్మన్ గారికి బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ పిల్లలమరి మధుసూదన్, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోర్పునూరి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు చింతకింది గణేష్, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, మొగుదాల వెంకటేష్, యాట సంతోష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముగ్గురు గంజాయి నేరస్థుల అరెస్టు

డీఎస్పీవి.ప్రసన్నకుమార్

సూర్యాపేట రూరల్, మే 07

జిల్లాలో గంజాయి సేవించిన, అమ్మిన కఠినమైన చర్యలు ఉంటాయని ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని డియస్పి వి.ప్రసన్న కుమార్ అన్నారు. గురువారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సూర్యాపేట మండలం కుసుమవారి గూడెం గ్రామ శివారులోని ఇందిరమ్మ కాలనీ మూడో విడత సమీపంలో సూర్యాపేట రూరల్ ఎస్సై ఎన్. బాలు నాయక్ సిబ్బందితో బుధవారం ఉదయం వాహనాలు తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వెళ్తూ వారిని చూసి తడబడుతూ అనుమానాస్పదంగా కనిపించడంతో వారి దగ్గరికి పోలీసులను వెళ్తుండడంతో పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకునిర్ణయించుకున్నారు. సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్, ఏఎస్ఐ వెంకన్న, రైటర్లు ఎండి అజ్గర్ అలీ, వీరస్వామి, సిబ్బంది ప్రతాప్ పాల్గొన్నారు